జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 9 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 305 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:10 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సీపీఐ వందేళ్ల ప్రస్థానంపై ఖమ్మంలో సభలు

- 18న ఖమ్మంలో భారీ ర్యాలీకి సన్నాహాలు
- 19, 20, 21 తేదీల్లో జాతీయ కౌన్సిల్ సమావేశం
- సభకు సిపిఐ జాతీయ నాయకులు హాజరు
- సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ వెల్లడి

**ఖమ్మం,జనవరి8(ప్రజాజ్యోతి):** సిపిఐ వందేళ్ల ప్రస్థానం పురస్కరించుకుని ఖమ్మం నగరంలో

మిగతా1 2లో..

## ఎసిబికి పట్టుబడ్డ ఎస్ఐ

**వరంగల్,జనవరి 8(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్నారు. గురువారం వరంగల్ కేయూసీ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇటీవల ఒక కేసులో పట్టుబడ్డ వ్యక్తి తనపై

మిగతా 2లో..



## ఉపాధి పథకం రద్దు

# దుర్మార్గ చర్య

- పేదల పొట్టకొట్టే యత్నంచేసిన మోడీ
- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్‌కు సిద్ధం
- కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు.

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3నుంచి 9వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత పొంగులేటికి అప్పగింత

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..



## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల

# బలోపేతం

### చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం

### తెలంగాణలో విద్యా విధానంపై సిఎం రేవంత్ వివరణ

### హిమాచల్ విద్యామంత్రి రోహిత్ కుమార్ భేటీలో వివరాలు వెల్లడి

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి

మిగతా 2లో..



## జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

### అశోక్ నగర్ లో నిరుద్యోగుల ఆందోళన

### సెంట్రల్ లైబ్రరి నుంచి భారీగా ర్యాలీ

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** తెలంగాణలో నిరుద్యోగులు మరోసారి కదం తొక్కారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిందన్నారు . కానీ అధికారంలోకి వచ్చిన మాత్రం ఆ మాటలు మార్చిందని నిరుద్యోగులు మరోసారి రెచ్చిపోయారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని రోడ్డెక్కారు. వేలాదిగా గ్రూప్స్, పోలీసులు జాబ్ ల ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న వారంతా అశోక్ నగర్ లోని సెంట్రల్ లైబ్రరి నుంచి భారీగా ర్యాలీగా బైటకు వచ్చారు.అదే విధంగా తమకు జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్లను వెంటనే ప్రకటించాలని నినాదాలు చేస్తు డిమాండ్ చేశారు. భారీగా నిరుద్యోగ అభ్యర్థులు రోడ్డెక్కడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు.

మిగతా 2లో..

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

- రేవంత్ సర్కారు ప్రజలను మోసం చేసింది
- మరోమారు రేంవత్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 8(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో

మిగతా 2లో..

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

- రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
- టాస్క్‌ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
- అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను

మిగతా 2లో..

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ?
- పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కేసీఆర్ ఏం చేశారు?
- కేసీఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- బేసిన్లు లేవు.. భేషజాలు లేవన్నదే సీఎం మాజీ కేసీఆర్
- జగన్‌తో కలసి కేసీఆర్ ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- ఆనాడు మేం నిలదీస్తే మాపై అనవసర విమర్శలు చేశారు
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**కరీంనగర్,జనవరి8(ప్రజాజ్యోతి):** కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని

మిగతా 2లో..

## మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు
- నలుగురు విద్యార్థులు దుర్మరణం

**రంగారెడ్డి,జనవరి8(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు

మిగతా 12లో..

## ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

**పూనె,జనవరి8(ప్రజాజ్యోతి):** ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్ధార్థ్ గాడ్గిల్

మిగతా 12లో..

## మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేసీఆర్
- మేడారం ఆహ్వాన పత్రిక అందచేసిన మంత్రులు



**గజ్వేల్,జనవరి8(ప్రజాజ్యోతి):** ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ దూకుడు

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 8(ప్రజాజ్యోతి):** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు

మిగతా 2లో..

# సంపాదకీయం

## డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అఅలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు.

# జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు ఎక్కడికక్కడ నిరుద్యోగుల్ని అడ్డగించారు. ఈ క్రమంలో పోలీసులకు, నిరుద్యోగ అభ్యర్థులకు మధ్య తోపులాట జరిగింది. తమకు ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ఇదే అశోక్ నగర్ లో వచ్చిహమీ ఇచ్చారని విషయాల్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండెళ్లు గడుస్తున్న ఇప్పటికి కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటించలేని నిరుద్యోగులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. దీంతో సాయంత్రం కావడంతో రోడ్డంతా ట్రాఫిక్ జామ్ అయిపోయింది. దీంతో పోలీసులు రోడ్డుమీద ధర్నాకు దిగిన అభ్యర్థుల్ని ఎక్కడిక్కడ లాగి ఆటోల్లో ఎక్కించి పోలీసుస్టేషన్ లకు తరలించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా సంక్రాంతి పండగ వేళ హైదరాబాద్ లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

## మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ స్వాగతం

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తూన్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మల్లెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. ఊాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

మొదటిపేజీ తరువాయి..

ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది.

## ఎసిబికి పట్టుబడ్డ ఎస్ఐ

మొదటిపేజీ తరువాయి..

వెంటనే చార్జ్‌షీట్ నమోదు చేసి పట్టుకున్న వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను తనకు అప్పగించాలని ప్రైవేట్ డ్రైవర్ ద్వారా ఎస్సైను సంప్రదించాడు. దీంతో లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం కేయూ జంక్షన్ వద్ద రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి ప్రైవేట్ డ్రైవర్‌ను, ఎస్సైను పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచారు.

## రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

మొదటిపేజీ తరువాయి..

శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసింద్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల సెమ్గీ÷నైల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.

## సీపీఐ వందేళ్ల ప్రస్థానంపై ఖమ్మంలో సభలు

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథా కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు.

# అన్ని నివేదికల ప్రకారం లంబా డీలు ఎస్టీలు కాదు

- చట్టబద్ధత లేని లం బాడిలు ఎ స్టీలు కాదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు అఫిడ విట్ దాఖలు చేయాలి
- పిఎం జన్మాన్ యోజన పథకం కింద ఆదివాసీలకు గృహాలు మంజూరు చెయ్యాలి
- మాజీ ఎంపీ రాష్ట్ర రాజగోండ్ సేవా సమితి అధ్యక్షుడు సో యం బాపూరావు
- ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన సోయం బృందం





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి) :** చట్టబద్ధతలేని లంబాడీలు అసలు ఎస్టీలే కాదని ప్రతి ఒక్క నివేదిక చెబుతుందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు వెనుకాడు తోందని, తక్షణమే సుప్రీంకోర్టు కు లంబాడీలు ఎస్టీలు కాదని నివేదికను, అఫిడవిట్ సమ ర్పించాలని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం బాపూ రావు డిమాండ్ చేశారు.మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సే వా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూ రావు నేతృ త్వంలో గురువారం ఆదివాసీ తొమ్మిది తెగల ఐక్య కార్యాచ రణ కమిటీ అధ్యక్షులు చుంచు రామకృష్ణ, ఆధార్ సొసైటీ ట్రె జరర్ మెట్ల పాపయ్య, ఆదివా సీ అడ్వకెట్ అసోసియేషన్ న్యాయవాదులు ఆరేం పాపా రావు, వాసం ఆనంద్‌లు కలిసి ఢిల్లీ లో కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యుయల్ ఒరం, సహాయ మంత్రి దుఅబశ్రీశ్రీర్గాదాస్ ఉయకే ని కలిశారు. తెలంగాణ రాష్టం లో ఎన్నో యేండ్లుగా ఎస్టీలు గా చలామణి అవుతున్న లం బాడిలు ఎస్టీలు కాదని, తాము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఇ ప్పటికే ఎన్నోసార్లు రుజువుల తో సహా నివేదికలు అంద జే శామన్నారు. సుప్రీంకోర్టు లో కే సు త్వరతగతిన పూర్తి అయి తే నిజమైన ఆదివాసీ జనాల కు న్యాయం జరుగుతుందన్నారు. ఆర్టికల్ 342 ప్రకారం చట్ట భద్దత లేని లంబాడిలను ఎస్టీలో కలప లేదని దానికి సంబం ధించిన ఆధారాలను, పార్ల మెంట్ కమిటీల నివేదికలను మంత్రులకు అంద జేశా మ న్నారు.అలాగే ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో అటవీ ప్రాం తంలో నివసిస్తున్న ఆదివాసీ లకు ఫారెస్ట్ అధికారులు ము ప్పుతిప్పలు పెడ్తున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇప్పటి కొమరం భీమ్ ఆసి ఫా బాద్ జిల్లాలోని కుమ్మరి కుం ట, దొంగ చింత గూడ, చెంచు గూడ, బిర్సాయి పేట్, సోనేపు ర, ధర్మాజిపేట్ తదితర గ్రామా ల్లో నివాసం ఉంటున్న ఆది వా సీలకు కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మాన్ యోజన పథకం కింద ఇళ్లు మంజూరు చేసి ఆదుకో వా లన్నారు. ఫారెస్ట్ కోర్ ఏరి యాలో ఉన్న గ్రామాల్లో నివా సం ఉండడానికి సైతం ఆదివా సీ జనాలకు ఇళ్లు లేవని, ఇప్ప టికైనా ఐటీడిఏ కు అనుసం ధానంగా ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని, గిరిజన శాఖ మంత్రి సహాయ మంత్రులను కోరారు. అనంతరం ఈనెల 20 న వచ్చే తీర్పు కేసు పురోగతిపై సుప్రీంకోర్టు న్యాయవాది అ లాంకి రమేష్ తో చర్చించి రా బోయే రోజుల్లో వ్యవహరించా ల్సిన విషయాలపై చర్చించారు.

# సీఎం కప్ క్రీడాజ్యోతి భారీ ర్యాలీ

- విద్యార్థులు సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలి
- సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్





**నిర్మల్, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం కప్ క్రీడాజ్యోతి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించారు.విద్యార్థులంతా సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఈ ర్యాలీలో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమప్రధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలవడమే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో తమ పేర్లను నమోదు చేసుకొని పోటీలలో పాల్గొనాలని సూచించారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామీణ స్థాయి, 28 నుంచి 31 తేదీలలో మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గాల స్థాయి, 10 వ తేది నుంచి 14వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 26వ తేదీల మధ్యలో నిర్వహించబడతాయని అన్నారు. 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని వివరించారు. గత సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎన్నో పతకాలను సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం అలవరుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆటలు ఆడేందుకు వీలుగా మరమ్మత్తులు చేయడంతో పాటు, సుందరీకరణ, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన నిధులతో స్టేడియం ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. రాజస్థాన్‌లో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో యోగ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన దిలీప్ ను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, పతకం, జ్ఞాపికలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలకు కూడా సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను జీవితంలో తమ కెరీర్ గా ఎంచుకోవచ్చు అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించిన పలువురు భారతదేశ క్రీడాకారుల విజయాలను ఉదహరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం స్టేడియంలో సిద్ధం చేసిన పిల్లల ఉద్యానవనాన్ని, అందులో ఏర్పాటుచేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లలకోసం అందుబాటులోకి తెచ్చిన పార్కు బాగుందని కితాబిచ్చారు. మరింత పచ్చదనం పెట్టడంతో పాటు, మరిన్ని అటవస్తులు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మైనార్టీ సంక్షమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం

- ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు ఆదేశశీ




**నిర్మల్, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరు కునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి



**జన్నారం, జనవరి 8 (ప్రజాజ్యోతి) :** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని జన్నారం మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్.ఎం.ఎన్, ఎఫ్ (న్యాచురల్ మిషన్ - న్యాచురల్ ఫామింగ్) పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, భూమి సారవంతంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. ఈ పథకంలో భాగస్వామ్యమైన రైతులకు రెండు సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన మెలకువలు, పద్ధతుల గురించి తెలపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మనారాయణ, ఇన్చార్జ్ ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి జలంధర్, గ్రామ సర్పంచ్ గోదావరి మారుతి, ఉపసర్పంచ్ మహేందర్, వ్యవసాయ విస్తరణ అధికారులు మల్యాల త్రిసంధ్య , లవన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీ

**జన్నారం, జనవరి 8 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సీఎం కప్ 2026 క్రీడల సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ఆధ్వర్యంలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ టార్చ్ ర్యాలీ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి ధర్మారం చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం.లక్ష్మ నారాయణ, వైస్ చైర్మన్ ఫసి వుల్లా, ఎంపీఓ జలంధర్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా, బిల్ కలెక్టర్ అనిల్,పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,ఉప సర్పంచ్ అప్పాల జలపతి,తదితరులు పాల్గొన్నారు




## సదర్మాట్ బ్యారేజీ పనులు తక్షణమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షంచారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్

- ధర్మ సమాజ్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**గుడి హత్నూర్, జనవరి 8, (ప్రజా జ్యోతి) :** గుడిహత్నూర్ మండలంలోని డొంగర్ గావ్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొఅబశ్రీశ్రీ త్తూరి రవి, వార్డు మెంబర్లు దాదా సాహెబ్, గోపాల్ గజ్వా రే, పల్మారే సునీల్ లు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. గురువా రం ధర్మ సమాజ్ పార్టీని వీడి సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వ ర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు యువకులు దోమకొండ ప్రదీప్, సాగర్ పస్మడే, అహ్మద్, నబి, సాబీర్, రమ్ము పటేల్ లతో పా టు పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల ని, గ్రామ అభివృద్ధికి ఎలాంటి సహాయసహకారాలు కావాల న్న అందిస్తానని హామీ ఇచ్చారు.

## కేటీర్‌ను కలిసిన ఖానాపూర్‌అసెంబ్లీ బిఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్



**ఖానాపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్‌ను నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ టిఆర్ఎస్ ఇంచార్జి భూక్యా నాయక్ హైదరాబాద్లో కలిశారు రానున్న మున్సిపల్ ఎన్నికల పరిస్థితులపై సమీక్షం చారు వీరితో పాటు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మ మాజీ సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పలు కలిసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయ బావుట ఎగరవేయడానికి పలు సూచనలు సలహాలను తెలియజేసేందుకు కేటీఆర్ ను కలిసినట్లు బుఖ్య ఝాన్సన్ నాయక్ తెలిపారు.

## సమస్యలు తెలుసుకునేందుకే గ్రామాల్లో విద్యుత్తు ప్రజాబాటా

- ఏఈ రాంసింగ్ వెల్లడి






**ఖానాపూర్ జనవరి 8 (ప్రజాజ్యోతి) :** గ్రామాల్లోని ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జిల్లా ఖానాపూర్ కడెం మండలాల పరిధిలో నీ 132 కెవి విద్యుత్తు గ్రామాల్లో ప్రజా బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఈ రాంసింగ్ తెలిపారు ఈ మేరకు గురువారం ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో కడశీ మండలంలోని కొండాపూర్ గ్రామాల్లో సర్పంచ్ల ఆధ్వర్యంలో ప్రజాపాట నిర్వహించి కరెంటు సమస్యలపై ఆర్జీలతోపాటు ప్రత్యక్షంగా మాట్లాడి సమీక్షస్తున్నామన్నారు విద్యుత్తు ఎంత సునితమైందో అంత ప్రమాదకరమైందని గృహాల్లో కానీ వ్యాపార షాపులలో వీధి పోల్స్‌తో పాటు రైతులకు సంబంధించిన పంట పొలాల్లో పంటచేలాల్లో గల కనెక్షన్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఎలాంటి సమస్య ఉన్న తమ శాఖకు ఈ గ్రామాలకు సంబంధించిన హెల్పర్ లైన్ మేన్ లను సంప్రదించి స్పష్టమైన సలహాల మేరకే మరమ్మతులు విద్యుత్ పై అవగాహన ఉన్న వ్యక్తులతోనే చేసుకోవాలన్నారు తీరా ప్రమాదం జరిగాక చేసేదేం లేదని అందుకే విద్యుత్తు వైర్ల పట్ల అప్రమత్తంగా ప్రజలు వ్యవహరించి శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఖానాపూర్ కడెం మండల విద్యుత్ అధికారి రాంసింగ్ కోరారు.

## టీఎన్జీవో సభ్యత్వం నమోదు విజయవంతం



**జైపూర్, జనవరి 8 (ప్రజా జ్యోతి) :** టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జైపూర్ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో మందమర్రి యూనిట్ అధ్యక్షులు ఏ. సుమన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, టీజివో జిల్లా అధ్యక్షురాలు వనజ హాజరయ్యారు.టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,జిల్లా యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం తదితర శాఖలకు చెందిన మొత్తం 100 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి జనవరి 10లోపు పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్రంలోనే జిల్లా ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవో ముందుండి పోరాడుతుందని భరోసా ఇచ్చారు.

# మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ కార్యకర్తల కన్నాక సమావేశం

## మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగరవేయడం కాయం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే దిశగా పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య దిశ నిర్దేశం చేశారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ





కేంద్రంలోని ఏఆర్ యం ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మఖ్తల్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రాబోయే మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, ఉపాధ్యక్షులు కర్ని స్వామి జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, దేవరెంటి నరసింహారెడ్డి, బాల్చేడ్ మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, ఈసరి నాగప్ప, బుగ్గన, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, కురువ లింగం, టప్ప అశోక్, బీజేవైఎం నాయకులు మహేష్ సాగర్,మంజునాథ్,పూల శీను బీజేవైఎం మండల అధ్యక్షులు పీకే నరసింహ,రాజా గౌడ్,అంజనేయులు,ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తిలో రక్తదానం చరిత్ర సృష్టించిన మేఘారెడ్డి జన్మదినం

## మెగా శిబిరంలో రికార్డు స్థాయిలో 482 యూనిట్ల రక్తసేకరణ

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు




కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డు స్థాయిలో రక్త సేకరణ జరిగింది. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, యువశక్తి ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 482 యూనిట్ల రక్తాన్ని స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. గతంలో కూడా ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా రికార్డు స్థాయిలో రక్తదానం జరగగా, ఈసారి కూడా అదే స్థాయిలో విజయవంతంగా నిర్వహించడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు వనపర్తి నియోజకవర్గం మొత్తం ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లిలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం



ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. మానాజీపేట గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

### వృద్ధులకు అన్నదానం ప్రారంభం

వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వాహనాన్ని గతంలోనే అనాధాశ్రమానికి అందించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో అనాధ వృద్ధులకు భోజనం పంపిణీ చేశారు. అనంతరం పామిరెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థులకు మూర్పుష్యకాలు, పెన్నులు పంపిణీ చేశారు. తదుపరి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు, కార్మికులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని కేక్ కట్ చేశారు.

### విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు

వనపర్తి పట్టణంలోని మరికుంటలో గల బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అవసరార్థం రూ.2 లక్షల విలువైన డిజిటల్ బోర్డును తన స్వంత నిధులతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గిరిజన గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పని చేసే చోట మహిళల రక్షణకు పోష్ యాక్టు బలమైన ఆయుధం

**లైంగిక వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలి**

**ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల్లో మహిళల రక్షణకు పోష్ యాక్టు అమలు**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి. రజని**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** పని చేసే చోట మహిళలకు వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, మహిళలకు ఎక్కడైనా వేధింపులు ఉంటే నిర్భయంగా లోకల్ కంప్లయింట్ కమిటీలో ఫిర్యాదు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రజని సూచించారు. వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో గురువారం జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో లోకల్ కంప్లయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. పురుషులతో సమానంగా మహిళలు పని చేసుకునే విధంగా మహిళా రక్షణ





చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే ఫిర్యాదు చేసేందుకు ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, ఆ పై జిల్లా స్థాయిలో లోకల్ కంప్లయింట్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మాట్లాడుతూ పని ప్రదేశంలో అది ప్రభుత్వ కార్యాలయాలు అయిన ప్రైవేట్ సంస్థల్లో లేదా ఇళ్లలో అయిన సరే మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. మహిళలపై శారీరిక, మానసిక వేధింపులకు పాల్పడితే బాధ్యులపై చట్ట పరంగా తగిన శిక్షలు ఉంటాయని యాక్టు గురించి మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. బాధితులు 90 రోజుల్లో ఇంటర్నల్ కమిటీకి లేదా షి బాక్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల విధానాలు, చట్టం ద్వారా మహిళలకు రక్షణపై అవగాహన కల్పించారు. సమావేశంలో పాల్గొన్న డీఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 64 శాఖల్లో ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, లోకల్ కమిటీ సైతం ఏర్పాటు చేసి ఉన్నందున మహిళలకు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురి అయితే సంకోచించకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధ్యులను విచారించి ఆరోపణ నిర్ధారణ అయితే సెక్షన్ 74 ప్రకారం శిక్షలు ఉంటాయని చెప్పారు. మహిళల కోసం ఉద్దేశించిన చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షమ అధికారి సుధారాణి, లోకల్ కమిటీ సభ్యులు డా. శ్రీలేఖ, జి.సి.డి.ఒ సుబ్బలక్ష్మ, శ్రీదేవి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థమస్, డి.సి.పి.ఒ రాంబాబు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

## - యూరియా విక్రయాల్లో పారదర్శకత పాటించాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం



జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పామాపురం, అప్పరాల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శించి యూరియా విక్రయ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ చేసే ప్రతి విక్రయ కేంద్రం వద్ద అక్కడికి వచ్చే రైతుల కోసం షామియానాతో పాటు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులను ఎక్కువ సేపు వేచి ఉంచనీయకుండా త్వరగా వారికి కావాల్సిన యూరియా ఇచ్చి పంపే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులకు యూరియా విక్రయించినప్పుడు సంబంధిత రిజిస్టర్లలో వారి పాస్ బుక్ వివరాలతో పాటు, ఎంత విక్రయిస్తున్నారనే సమాచారాన్ని కూడా నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం ఆధారంగా పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి యూరియా సేల్ పాయింట్ వద్ద వ్యవసాయ శాఖ తరపున తప్పనిసరిగా ఒక ఏఈఓ ను కేటాయించి పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రాల వద్ద అక్కడ యూరియా నిల్వకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతోపాటుగా సమీపంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలలో ఎక్కడ ఎంత స్టాకు ఉందని వివరాలను కూడా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.

**బస్తీ దవాఖాన భవనాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలి**

కొత్తకోట మండల కేంద్రంలో ఆత్మకూర్ రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న బస్తీ దవాఖాన భవన నిర్మాణ పనులను కలెక్టర్



గురువారం పరిశీలించారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న బస్తీ దవాఖాన భవనాన్ని పనులు వారం రోజుల్లోగా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి దామోదర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** క్రీడలు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకే కాక ఒక జట్టుగా పనిచేసేందుకు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో పోలీస్ సిబ్బందికి మూడు





రోజులపాటు నిర్వహించిన వార్షిక క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ముందుగా వివిధ కంపెనీల బెటాలియన్ సిబ్బంది కవాతును కలెక్టర్ తిలకించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలీస్ శాఖలో సమర్థవంతంగా పనిచేసేందుకు శారీరకంగా దృఢంగా ఉండడం ప్రధానమని పేర్కొన్నారు.ఏటా నిర్వహించే క్రీడల పోటీల సందర్భంగానే కాకుండా ప్రతినిత్యం ఇక్కడ పోలీస్ సిబ్బంది వ్యాయామం చేస్తూ,వివిధ క్రీడల్లో సాధన చేస్తూ ఫిట్ గా ఉండాలని సూచించారు.విజేతలుగా ఎవరు నిలిచినప్పటికీ పోటీల్లో పాల్గొనడం,టీం స్ఫూర్తితో ఆడడం ముఖ్యమని తెలియజేశారు.బెటాలియన్ అతిథిగృహం విస్తరణకు కలెక్టర్ నిధుల నుండి రూ.10 లక్షలు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులోనూ తన వంతుగా సహకారం అందిస్తానని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు,బందోబస్తు సమయంలో బెటాలియన్ పోలీసులు అందజేస్తున్న సేవలు ఎంతో విలువైనవనీ కొనియాడారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన బెటాలియన్ సిబ్బందికి కలెక్టర్ పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా బెటాలియన్ అధికారులు కలెక్టర్ కు జ్ఞాపిక అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజు,అసిస్టెంట్ కమాండెంట్లు పాణి,నరేందర్ రెడ్డి,ఏవో తాజుద్దీన్, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అందుల కోసం లిపిని సృష్టించిన లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అంధ విద్యార్థులు అక్షరమే ఆయుధంగా మలిచి, లూయిస్ స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.జిల్లా మహిళా,శిశు,దివ్యాంగుల





మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4న,అంధుల మార్గదర్శి లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజు సందర్భంగా 217వ జయంతినీ గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బ్రెయిలీ లిపిని కనిపెట్టారన్నారు. గద్వాలలో ఇద్దరు విద్యార్థులతో 1993 లో ఈ పాఠశాల ఏర్పాటు చేయగా ప్రస్తుతం వందకు పైగా విద్యార్థులు ఇక్కడ చదువుతుండడం సంతోషంగా ఉందన్నారు.ఈ పాఠశాలలో చదివిన 50 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు.ఎలాంటి సాంకేతికత లేని 200 ఏళ్ల కిందటే లూయిస్ విద్య ప్రాముఖ్యతను గుర్తించి లిపిని కనిపెట్టడం వలన నేడు ప్రపంచవ్యాప్తంగా అతనిని స్మరించుకుంటున్నామన్నారు.ప్రభుత్వం దివ్యాంగుల సంక్షమానికి అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టిందని,అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య,ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లను వినియోగించుకోవాలన్నారు.అంధులు ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.అలాగే అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.అంధులు రహదారి దాటేటప్పుడు ఇబ్బంది పడకుండా సెన్సార్లతో కూడిన సాంకేతికతను వినియోగించి రహదారుల నిర్మాణం కూడా అక్కడక్కడ జరుగుతోందన్నారు.యుడిఐడి కార్డులు మంజూరు చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.అనంతరం ఇటీవల గద్వాల మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి శివకుమార్ ను కలెక్టర్ సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద,డీఈవో విజయలక్ష్మి,పాఠశాల కార్యదర్శి రంగన్న,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 13న,గోదాదేవి కల్యాణోత్సవం

**నాగర్ కర్నూల్ :08 జనవరి(ప్రజా జ్యోతి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో గల శ్రీ పబ్బతి అంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న,కుడారై ప్రసాద ఉత్సవం,13న,గోదాదేవి రంగనాయక స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం ఆలయ ఆవరణలో వేద పండితులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు.



ఈ కార్యక్రమాలలో పాల్గొనేవారు గోదాదేవి కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ఆలయ పూజారిని నేరుగా లేదా 9441740951 సెల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి దినపత్రిక నిబద్ధతను ప్రశంసించిన మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి):** ప్రజా జ్యోతి దినపత్రిక మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా క్యాలెండర్‌ను రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల గళాన్ని బలంగా వినిపిస్తూ, సామాజిక సమస్యలపై నిరంతరంగా పోరాడుతోందని ప్రశంసించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి, సంక్షమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై పత్రిక చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రాధాన్యతతో ప్రచురిస్తూ



పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మీడియా ప్రజల పక్షన నిలబడి బాధ్యతాయుతంగా వ్యవహరించి నప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఉమ్మడి జిల్లా ప్రతినిధి సుందర్ చారి, నారాయణపేట జిల్లా ఇన్చార్జి వెంకటేష్, నారాయణపేట జిల్లా ప్రతినిధి ఎండి సోఫీ, ధన్వాడ సహదేవ్, మాగనూరు శ్రీనివాస్, కృష్ణ మహేందర్, దామరగిద్ద సంతోష్ సీనియర్ పాత్రికేయులు,స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠకులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళి అర్పించిన సర్పంచ్



**పర్వతగిరి, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల యాకలక్ష్మ అనారోగ్యంతో మరణించగా స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ మృతిరాలి పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుమారుడు కుమారస్వామిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాండ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, ఉపసర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల శంకర్, బోట్ల కనకరాజు, మండ జగన్, బొట్ల వెంకన్న, సముద్రాల శివ, మునిగే కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకుంటున్న టేకుమట్ల పోలీస్ శాఖ...





**టేకుమట్ల జనవరి 8 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కొండ్ర తిరుపతి వారి పూరి గుడిసె ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయినది. ఈవిషయం తెలుసుకున్న టేకుమట్ల మండల కేంద్ర పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రమేష్ వారి ఇంటికి పోయి 50 కేజీల బియ్యం బస్తా, బట్టలు అందజేశారు. అలాగే మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు పేదవారికి బట్టల పంపిణీ, ఎవరైనా ఆకలితో ఉన్నవారికి అన్నం అందించేవారు. మంచి మనసున్న వ్యక్తిత్వం అని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మరిన్ని సేవాకార్యక్ర మాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల పరిసరాలకు సిసి రోడ్లతో అభివృద్ధి



**ఏటూర్ నాగారం జనవరి 08 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు ప్రాంతంలోనీ గిరిజన బాయ్స్ గురుకుల పాఠశాల పరిసరాలకు సిసి రోడ్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. గురువారం మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత నలభై ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలకు ఎట్టకేలకు అభివృద్ధి వెలుగు చేరింది. 1984 సంవత్సరంలో ఇలాంటి సౌకర్యాలు లేకుండా నామమాత్రంగా ప్రారంభమైన గిరిజన బాలురు గురుకుల పాఠశాలల్లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క రూ.35 లక్షల నిధులు మంజూరు చేసి సిసి రోడ్ల నిర్మాణాన్ని అద్భుతంగా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రవాణా సౌకర్యాలు లేక విద్యాభివృద్ధికే ఆటంకం ఏర్పడుతున్న పరిస్థితుల్లో మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క స్పందించి శాశ్వత పరిష్కారంగా సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణం పూర్తయ్యాక పాఠశాల పరిసర ప్రాంతాల రూపురే ఖలు పూర్తిగా మారిపోయాయి. సురక్షత రవాణా, సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రావడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ అభివృద్ధిని హర్షిస్తూ, గత ప్రభుత్వాలు పట్టించుకోని సమస్యను పరిష్కరించిన మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్కకి కృతజ్ఞతలు తెలిపారు. విద్యే పునాది, అభివృద్ధే లక్ష్యంగా మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క చేపడుతున్న పనులకు ఇది మరో నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు. నాలుగు దశాబ్దాలుగా నెరవేరని కలను సాకారం చేసిన ఈ సిసి రోడ్లు గురుకుల పాఠశాల చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచాయి. అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు తాజుద్దీన్ మండల కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. యూత్ జిల్లా ఉప అధ్యక్షుడు సర్వ అక్షత్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. పొలబోయిన గోపాల్. సర్వ సాయి కుమార్.గంపల శివకుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం దగ్ధానికి ప్రయత్నించ్చిన దుండగులను కఠినంగా శిక్షంచాలి- ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

### బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి జనవరి 8 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలోగురువారంస్థానిక గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంన్ని ఇటీవల కొంత మంది దుండగులు విగ్రహానికి నిప్పు అంటీచగా కొంత మేర విగ్రహం కాలిపోయినది. స్థానిక నాయకులతో కలిసి విగ్రహానికి పాలాభిషేకం చేసి,ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప భారతీయ యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర రాజ్య స్థాపనకై పోరాడిన యుద్ధ వ్యూహ నిపుణుడు మరియు ఆదర్శ పాలకుడు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, న్యాయ భావనతో ఎదిగిన నాయకుని విగ్రహన్ని నిప్పంటించిన దుండగలను కఠినంగా శిక్షంచాలని అని డిమాండ్ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర ఓవర్‌సీస్ ఆధ్వర్యంలో "ప్రజా జ్యోతి" క్యాలెండర్ ఆవిష్కరణ



**హనుమకొండ, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రుద్ర ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రుద్ర ఓవర్‌సీస్ ప్రతినిధి మధుకర్ మూల మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రజా జ్యోతి పత్రిక పాత్ర అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న రుద్ర ఓవర్‌సీస్ సంస్థ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాల వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ప్రతినిధులు, రుద్ర ఓవర్‌సీస్ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షం 'ప్రజా జ్యోతి' : ఎమ్మెల్యే రేవూరి

### - నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**పరకాల, జనవరి 08, (ప్రజాజ్యోతి): :** ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ, ప్రజలకు ఉపాలకులకు మధ్య వార ధిగా నిలుస్తున్న పత్రికే 'ప్రజా జ్యోతి' అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ప్రజాజ్యోతి నూతన క్యాలెం డర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్షన నిలబడి సమస్యలను ప్రతిబింబించే వార్తా కథనాలను ప్రచు రిస్తున్న ప్రజా జ్యోతి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల గొంతుకగా పనిచేస్తున్న పత్రికలకు ప్రజాప్రతినిధులుగా ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతికుమార్, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19 నుండి ఎంఏ తెలుగు సెమిస్టర్ పరీక్షలు

### - జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న



**హనుమకొండ జనవరి 08 (ప్రజా జ్యోతి) :** వరంగల్ హంటర్రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు సెమిస్టర్ పరీక్షలు 2026 జనవరి 19వ తేది నుండి ప్రారంభమవుతాయని జూనపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు, రెండవ సంవత్సరం విద్యార్థు లకు మూడవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న తెలి పారు. అలాగే రేపటి నుండి (జనవరి 10) నుండి జనవరి 17వ తేదీ వరకు సంక్రాంతి పం డగ సందర్భంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించడమైనదని తెలిపారు. తిరిగి 19వ తేదీ సోమవారం పీఠంలో జరిగే సెమిస్టర్ పరీక్షలకు హాజరుకావాలి తెలిపారు. ఇతర వివరాల కోసం 9989139136, 99894 17299 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో డెవిల్ ట్రీలపై విమర్శలు





**ఎల్కతుర్తి జనవరి 08 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం కేంద్రంలో డెవిల్ ట్రీగా పిలవబడే చెట్ల శాస్త్రీయ నామం ఆల్టోనియా స్కోలారిస్ వీటిని స్థానికంగా ఏడు ఆకుల చెట్టుగా కూడా పిలుస్తారు. అతి తక్కువ సమయంలోనే విస్తారంగా పెరిగే ఈ చెట్లు నిత్యం పచ్చగా కనిపిస్తాయి. భూమి నుంచి తక్కువ నీటిని మాత్రమే తీసుకుంటాయి.ప్రతి సంవత్సరం అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు మూడు నుంచి నాలుగు దశల్లో ఈ చెట్లు పుష్పిస్తాయి. ఈ సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో వీటి నుంచి వెలువడే దట్టమైన వాసన ప్రయాణికులు, స్థానికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ వాసన వల్ల వికారం, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు వస్తున్నాయని పలువురు చెబుతున్నారు.గత కొన్నేళ్లుగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద ఈ చెట్లను పెద్ద ఎత్తున నాటారు. మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, నీళ్లు పోయడం, రాలిన ఆకులను కాల్చివేయడం వంటి పనుల్లో కూలీలు, పారిశుధ్య కార్మికుల శ్రమ వినియోగించబడుతోంది.

అయితే, ఈ చెట్ల వల్ల ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం ఏమీ లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీడ ఇవ్వకపోవడం, ఆక్సిజన్ ఉత్పత్తి పరిమి తంగా ఉండడం, పండ్లు లేదా ఇతర ఉపయోగాలు లేకపోవడం వల్ల ఈ చెట్లు ప్రజావసరాలకు అనుకూలంగా లేవని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. డెవిల్ ట్రీల స్థానంలో నీడనిచ్చే ఆక్సిజన్ అధికంగా విడుదల చేసే పండ్లు ఇచ్చే పర్యావరణానికి అనుకూల మైన చెట్లను నాటితే ప్రజలకు నిజమైన ఉపయోగం చేకూరుతుం దని వారు సూచిస్తున్నారు. ఇది అప్పటి అధికారుల నిర్ణయ లోపమా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అన్నది స్పష్టంగా తెలియకపోయినా, ఈ చెట్లను తొలగించి అవసరమైన మొక్కలు నాటాలని పర్యావరణవేత్తలు, ప్రయాణికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# నిరుపేదలకు భరోసా ఇందిరమ్మ ఇండ్ల పథకం

- ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన
- లబ్ధిదారులకు సకాలంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించాలి
- ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న



**ఏటూర్ నాగారం జనవరి 08 ప్రజా జ్యోతి :** నిరుపేదలకు భరోసా ఇందిరమ్మ ఇండ్ల పథకం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరిశీలించారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు. ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వడ్ల వెంకన్న. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండ్ల దేవేందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి. ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడి. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందుతున్నాయా లేదా అనే పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు భరోసాగా ఇందిరమ్మ ఇండ్ల పథకంను అమలు చేస్తూ పేదల కలలను సాకారం చేస్తోంది. స్వంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇండ్లు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఇంటి కల నెరవేరినందుకు లబ్ధిదారులు ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మంత్రి దనసరీ అనసూయ డాక్టర్ సీతక్క కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ నాణ్యత, సదుపాయాలపై కాంగ్రెస్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇది పేదల జీవితాల్లో గొప్ప మార్పుకు నాంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షమమే లక్ష్యంగా మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క పని చేస్తోందని తెలిపారు.

పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ ప్రభుత్వ మానవీయ పాలనకు నిదర్శనంగా నిలుస్తోందని మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్కకి కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిరుపేద ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహా రావు. మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. ఆరవ వార్డు సభ్యులు ఉమా గాని రమేష్. గ్రామ కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్. యూత్ నాయకులు కర్ల తరుణ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోలబోయిన గోపాల్. వావిలాల సాంబశివరావు. గంపల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే రాష్ట్ర బిజెపి చీఫ్ ఎన్.రాంచందర్‌రావు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 08, (ప్రజాజ్యోతి) :** తెలం గాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్య తలు స్వీకరించిన అనంతరం తొలిసారి వరంగల్‌కు వచ్చిన ఎన్.రాంచందర్ రావు భద్రకాళి అమ్మవారిని దర్శించుకు న్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వరంగల్ అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తగిన సహకారం లేదని విమర్శించారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కేఎంసీలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ములుగు సమ్మక్కఉసారక్క ట్రైబల్ యూనివర్సిటీ వంటి కీలక అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే సాధ్యమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకాలపై ఆధారపడి పాలన సాగిస్తోందని, విశ్వవిద్యాలయ భూములపై కన్నేసిందని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై సమర్థవంతమైన చర్చ జరగలేదని, రైతు బంధు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలపై చర్చించలేదని విమర్శించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతోందని, పంచాయతీ ఎన్నికల్లో సుమారు 900కు పైగా సర్పంచులను గెలిపించిన ఘనత ప్రజలదేనని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని ఆయన స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ సరిత



**కాళేశ్వరం జనవరి- 8(ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహేదేవాపూర్ మండలం మద్దులపల్లి గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయం లో గురువారం సర్పంచి సరిత ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన ప్రతి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీమతి ఎల్పుల సరిత ఉప సర్పంచ్ పుప్పిరెడ్డి లచ్చి రెడ్డి వార్డు సభ్యులు పూతలదేవిక, పంచాయతీ కార్యదర్శి స్వాతి, వి ఓ ఏ జాడి మొండయ్య, స్థానిక నాయకులు సురేందర్ మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి సన్నిధిలో ఎల్ఐసి ఏజెంట్ల సంకల్ప పూజ



**వరంగల్ సిటీ, జనవరి 08(ప్రజాజ్యోతి) :** నగరంలోని ములుగు రోడ్ వద్ద గల ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచి ఏజెంట్లు భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ఏం.డి.ఆర్.టి సంకల్ప పూజ చేశారు. భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ1964) వరంగల్ 2 బ్రాంచ్ ఆధ్వర్యం లో గురువారం శాఖ సీనియర్ బ్రాంచి మేనేజర్ పి హనుమంతు, ఏబిఎం ప్రవీణ్ మరియు యూనియన్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ సమక్షంలో 60 మంది ఏజెంట్లు వ్యాపార సంకల్పం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ బి ఎం హనుమంతు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ వృత్తి చాలా పవిత్రమైనదని, ప్రతి ఒక్క ఏజెంట్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎక్కువ సంఖ్యలో ప్రజలకు బీమా సౌకర్యం అందే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం యూనియన్ డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంకల్పం తీసుకున్న ప్రతీ ఏజెంట్ ఎం.డి.ఆర్.టి (యు ఎస్ ఎ) కు అర్హత సాధించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఇంచార్జి ప్రెసిడెంట్ ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి. తండా అశోక్, డివిజన్ నాయకులు గన్నోజు శ్రీనివాసచారీ, వర్నె తిరుపతి, మల్లాడి రాజిరెడ్డి, చోళ్ళేటి అశోక్, డోలి కోటేశ్వర్, దురిశెట్టి సంతోష్ కుమార్, బల్సుగూరి శ్రీను, ఇనుగాల శ్రీనివాస్, వంగాల వీరాస్వామి, ఎరుకల రఘనరెడ్డి, దాడి బిక్షపతి, మన్నెం ఇంద్రా రెడ్డి, రమేష్, కంది ప్రభాకర్, వెంకటేశ్వర్లు, చెల్పూరి శ్రీను, సురేందర్ మహిళా నాయకులు శ్రావణి, సరిత, సునీత, లక్ష్మ, మౌనిక, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

**ఎల్కతుర్తి జనవరి 08 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంఉ2లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, ఉప సర్పంచ్ గొడిశాల రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్య ప్రాముఖ్యతను వివరించి,తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసు నుంచే చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని వారు సూచించారు.కార్యక్రమంలో హెల్త్ ఏఎన్ఎం స్వరూపారాణి, ఆశా వర్కర్ రాధిక, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడారి సంధ్య వారి పాపకు కుంతమల్ల ఝాన్సీ వారి పాపకు సాంప్రదాయ బద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అక్షయ,అయిత కవిత, దుంపేటి అరుణ, ఓల్లాల సావిత్రి, కందుకూరి జ్యోతి, గొడిశాల వజ్ర, గొడిశాల రాజేశ్వరి, పాలకుర్తి రాజేశ్వరి, యాజు బేగం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఎల్ఎంసీ కమిటీ సభ్యులు గొడిశాల గౌతమి, అయిత ప్రమీల, అంగన్వాడి టీచర్ గొడిశాల శోభారాణి, ఆయా టీ సుభద్ర పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 102 అంబులెన్స్ ను వినియోగించుకోవాలి

**నిడమనూరు వైద్య అధికారి డాక్టర్ అరవింద్ కుమార్**

**నిడమనూరు, జనవరి08(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని గర్భిణీలను , బాలింతలను 102 అమ్మ ఒడి అంబులెన్స్ అమ్మాల ఆదుకుంటుందని నిడమనూరు వైద్య అధికారి డాక్టర్



అరవింద్ కుమార్ అన్నారు. ప్రతి గురువారం మండలంలోని గర్భిణీలను ,బాలింతలను నిడమనూరు ప్రభుత్వ దావాఖానకు తీసుకువెళ్ళి వైద్య పరీక్షలు నిర్వహించారు .వైద్య పరీక్షల అనంతరం వారిని సురక్షితంగా మరల ఇంటికి చేర్చుటలో 102 అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని గర్భిణీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ అరవింద్ కుమార్ ,సూపర్వైజర్లు స్టెల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలీం, జిల్లా మేనేజర్ మధు ఒ హిమం పాషా, 102 పైలెట్ బి. శివ ,ఏఎన్ఎంలు ఆశావర్కర్లులు అనుషారెడ్డి,మంగ,పద్మ, లింగయ్య ఎల్లమ్మ, తదితరులు,పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో ముందుండాలి

**కోదాడ డీఎస్పీ రాపోలు శ్రీనివాస రెడ్డి**

**గరిడేపల్లి,జనవరి 08,(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని కోదాడ డీఎస్పీ రాపోలు శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో



పొనుగోడు క్రికెట్ క్లబ్ (పి.సి.సి) ఆధ్వర్యంలో నిర్వహించి న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, సహనం,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని తెలిపారు.క్రీడల ద్వారా యువత శారీరకంగా,మానసికంగా దృఢంగా మారుతారని,గ్రామ స్థాయి పోటీలు భవిష్యత్తు క్రీడాకారులకు పునాది అవుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్,పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు,ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి,మాజీ ఎం.పి. పి కటకం ఆశా రమేష్,మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలి

**సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్**

**గరిడేపల్లి, జనవరి 08(ప్రజా జ్యోతి):** సూర్యాపేట డిపో నుంచి గరిడేపల్లి మీదుగా మఠంపల్లి వరకు నడిచే నైట్ ఆల్ట్ బస్సు సర్వీసు గత రెండేళ్లుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల



కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. గురువారం సూర్యాపేట ఆర్టీసీ డిపో జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లకు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ బస్సు లేకపోవడంతో గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు రోజూ 11 కిలో మీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోందని, మార్గమధ్యంలో కోతుల దాడులతో గాయాల పాలవుతున్నారని తెలిపారు. గ్రామాల ప్రజలు,విద్యార్థులు, సూర్యాపేట కు వచ్చే ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే ఈ రూట్‌లో బస్సు సర్వీసును పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,జిఎంపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు వీరబోయిన రవి, సిఐటియు జిల్లా నాయకులు నీలా రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం: బాల్ రెడ్డి

**కోదాడ టౌన్,జనవరి 08 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం



ఖాయమని కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వాటి నుండి నేటి వరకు నిరుపేదల అభివృద్ధికి అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు గృహలక్ష్మ గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు ,కళ్యాణ లక్ష్మ రైతులకు సబ్సిడీ రుణాలు సన్న వడ్లపై బోనస్ ధాన్యం కొనుగోలు బోనస్ పిచ్చి రైతులను ఆదుకుందని తెలిపారు రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి పనులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పరుగుల వీరుడుకి ఘన సన్మానం

**అంతర్జాతీయ స్థాయి క్రీడారంగణంలో రాణించాలి.. బాయ్స్ హై స్కూల్ పూర్వ విద్యార్థికి ఘన సన్మానం**

**కోదాడ టౌన్, జనవరి 08 (ప్రజా జ్యోతి):** గురువారం నాడు పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలర ఉన్నత పాఠశాలలో ఇటీవల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి సతీష్ కు ఘనంగా అభినందన సన్మానం చేయడం జరిగింది. సన్మాన కార్యక్రమం అధ్యక్షుడు కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, ముఖ్యఅతిథి పాఠశాల మాజీ రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్తవరపు రామారావు సారథ్యంలో అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, మాట్లాడినారు. ఇటీవల నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ 100 మీటర్స్ రన్నింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన పరుగుల వీరుడు జడ్.పి.హెచ్.ఎస్



బాయ్స్ స్కూల్ పూర్వ విద్యార్థి అనంతగిరి మండలం, వెంకట్రామపురం గ్రామ వద్దేబోయిన సతీష్ కి గోల్డ్ మెడల్, మెమొంటో, సర్టిఫికెట్, పుష్పగుచ్ఛం శాలువాలతో క్రీడాకారులు ఉపాధ్యాయులు విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించినారు. మారుమూల గ్రామమైన వెంకట్రాంపురంలో జన్మించి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి 100 మీటర్ల రన్నింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించటం విద్యార్థి తల్లిదండ్రులకు గ్రామానికి చదువుకున్న పాఠశాలకు రాష్ట్రానికి దేశానికి గర్వకారణం అని ముఖ్య అతిథి ముత్తవరపు రామారావు తెలిపారు. నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనటానికి ఆర్థిక సహాయం అందజేసిన కత్రం ఫౌండేషన్ శ్రీకాంత్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, వెంకట్రాంపురం సర్పంచ్ జయరాజు అందించారని గోల్డ్ మెడల్ విజేత సతీష్ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు , అభిరుచి గల క్రీడలలో రాణించాలని అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని, ఈ సన్మాన కార్యక్రమాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎండి .సలీం షరీఫ్ కోరారు. సన్మాన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులైన కళ్యాణ్,, సాయిరాజ్, నామ నరసింహారావు లను సన్మానించారు .ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బాగ్దాద్ ,,ఎలెక్సి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, వీర బ్రహ్మచారి,కాజా మియా, పాండురంగ చారి, బడుగుల సైదులు, సునీల్, కనకమ్మ, జాఫర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ

**సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి**

**జిల్లాలో 10 వేల టన్నుల యూరియా నిల్వలు**

**కోదాడ టౌన్, జనవరి 08 (ప్రజా జ్యోతి):**



అందుబాటులో కలవని జిల్లా వ్యవసాయ అధికారి సూర్యాపేట తెలియ పరిచారు. సొసైటీ లు మరియు ప్రైవేట్ డీలర్స్ ద్వారా ఎరువులను అందచేయడం కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది. రైతులు ముందస్తుగా యూరియా కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం జరిగింది. మరియు మరల సీజన్ కి సరిపడ యూరియా ను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుంది. రైతులు అధిక యూరియా వాడడం వలన అనేక రకాలైన అనర్థాలు వస్తాయి. చీడపీడల ఉధృతి అధికం తోపాటు, ఖర్చు కూడా పెరుగుతుంది కావున రైతులు పంటమీద యూరియా ఎకరానికి రెండు బస్తాలను మాత్రమే వినియోగించాలని తెలియ పరిచారు. మరియు పొటాష్ ఎరువులను రైతులు తప్పకుండా వినియోగించాలి. దీనివలన పంట, గింజ నాణ్యత



వస్తుంది. మరియు నానో యూరియా ను కూడా రైతులు వాడవలసినదిగా తెలియ పరిచారు. రైతులు రెండవ దఫా యూరియా కి బదులుగా నానో యూరియా ను వాడడం వలన పర్యావరణకి ఎటువంటి హాని ఉండదు. ఈ నానో యూరియా ను అన్ని రకాల పురుగు మందులు లతో కలిపి వాడుకోవచ్చు.దీనిలో భాగంగా ఈ రోజు కోదాడ మండలంలోని పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేయడం జరిగింది. కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి, కోదాడ వ్యవసాయ అధికారి పాలెం రజనీ, డీలర్స్, రైతులు పాల్గొన్నారు.

## గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా ఉంటాం

**బాధిత కుటుంబాలను కలిసి హామీ ఇచ్చిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ టౌన్, జనవరి 08 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలోని చెరువు కట్ట ప్రాంతంలో గ్రీన్ ట్రిబ్యునల్ పేరు మీద నోటీసులు అందుకున్న పలు ప్రాంతాలలో నేడు ఉదయం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పర్యటించి అక్కడి నివాసితులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాము గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉంటున్నామని చిన్నచితక కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, వచ్చిన డబ్బులతో ఎంతో కొంత దాచుకుని నిర్మాణాలు చేపట్టుకున్నామని, ఈ కట్టిన ఇళ్లకు ప్రభుత్వం నల్లా బిల్లు, కరెంట్ బిల్లు తదితర ఏ బిల్లులైనా వసూలు చేస్తుందని, అలాంటి పర్మిషన్లు ఇచ్చిన ప్రభుత్వం కోర్టుల పేరుతో ఇలా నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని, గత ఎన్నికల్లో మాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన ఎమ్మెల్యే ఇప్పుడు మేము ఇంత ఇబ్బందుల్లో ఉంటే కనీసం స్పందించడం లేదని కన్నీరు మున్నీరవుతూ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కి స్థానికులు తమ బాధను వెలిబుచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ . వాస్తవానికి ఈ చెరువు విస్తీర్ణం 1100 ఎకరాలని కానీ అధికారులు రికార్డులలో తప్పులు చూపిస్తున్నారని, ఈ ప్రాంతం లో ఇప్పటికే పెద్ద పెద్ద బిల్డింగులు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లు నిర్మాణం చేశారని అలాంటి వారిని వదిలిపెట్టి కేవలం రెక్కాడితే డొక్కాడని కుటుంబాలను ఆసరాగా చేసుకుని ఈ నోటీసులు అందజేయడం సమంజసం కాదని అన్నారు. 50 ఏళ్ల నుండి ఈ ప్రజలు ఇక్కడే నివసిస్తున్నారని గతంలో కలెక్టర్ వీళ్ళకి స్వయంగా పట్టాలు కూడా అందజేశారని, పట్టా ల్యాండ్ అని అమ్మితే నిరుపేదలు వీటిని కొనడం జరిగిందని అందుకు సంబంధించిన సేల్ డిడిలు కూడా ఉన్నాయని అంతేకాకుండా వీళ్ళకి ప్రభుత్వాలు పట్టణంలో వసూలు చేసే అన్ని పనులను వీళ్ళ నుంచి కూడా వసూలు చేస్తున్నారని, వీళ్లకు ఇల్లు కట్టుకోవడానికి అన్ని అనుమతులు కూడా మంజూరు చేశారని అలాంటి వారే ఈరోజు నోటీసులు అందజేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని అన్నారు.
ఈరోజు పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీ నోటీసుల పేరుతో దొంగ నాటకాలకు తెరలేపారని, మళ్లీ వీళ్ళు మాయమాటలు చెప్పి మీ సమస్యలను పరిష్కారం మాతో సాధ్యమని ప్రజల్ని మభ్యపెట్టి మళ్లీ ఓట్లు వేసుకునే పరిస్థితి ఉందని దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ సహించదని బాధితుల పక్షన ఎంతవరకైనా పోరాడడానికి వెనకాడబోమని, బాధిత కుటుంబాలు ఎవరు అధైర్య పడవద్దు అని మీ అందరికీ బీఆర్ఎస్ పార్టీ పక్షన మేము అండగా ఉంటామని ఈ విషయంలో ఒక ప్రత్యేక లాయర్ ను నియమించి బాధితుల పక్షన కొట్లాడానికి సిద్ధంగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మాజీ కౌన్సిలర్స్ అలవాల వెంకట్, కందుల చంద్రశేఖర్, మేదరి లలిత, మామిడి రామారావు, చింతల నాగేశ్వరరావు, గట్ల కోటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, చీమ శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్, మాదాల ఉపేందర్ యాదవ్, గంధం ఉపేందర్ యాదవ్, చలిగంటి వెంకట్, జానీ ఆర్ట్స్, బుచ్చిబాబు, గౌర్రె రాజేష్, వెంకన్న, బొర్ర వంశీ, షేక్ ఆరీఫ్ పాషా, సిద్దెల రాంబాబు, ఎలక్ట్రీషియన్ శ్రీను, రాయపూడి రమేష్, నోముల సుధీర్ యాదవ్, సిజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ కళాశాల పరిశీలన

**నార్కట్ పల్లి, జనవరి 8 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి డిప్యూటి సెక్రెటరీ భీమ్ సింగ్ విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత పెంచే విషయంపై అధ్యాపకులకు 40 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి రాబోయే వార్షిక పరీక్షలకు చదువులో వెనుకబడిన విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో రాబోయే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల పరికరాల కొనుగోలు కోసం 50,000/- ప్రభుత్వం నుంచి మంజూరు చేశారని తెలిపారు. ప్రాక్టికల్స్, సి.సి కెమెరాలు, రికార్డ్స్, స్టడీ అవర్స్,తరగతులను,



పరిశీలించారు. ఉపయోగించి మంచి ర్యాంకు సాధించాలని, సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, అధ్యాపకులు, నడింపల్లి వెంకటేశ్వర్లు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

**గరిడేపల్లి,జనవరి 08,(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామాభివృద్ధి పట్ల తన సేవా భావాన్ని చాటుకుంటూ మాజీ సర్పంచ్ శ్రీ గుమ్మడెల్లి



అంజయ్య రూ.20,000 విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ మైక్ సెట్ పాఠశాల విద్యా కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు దాతకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడెల్లి వెంకన్న (మెకానిక్),సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కందుల పద్మ నాగిరెడ్డి ఏఏపిసి చైర్మన్ సిద్ధం త్రివేణి, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు డి.మల్లారెడ్డి,ఎం.గోవిందు,బి. సైదులు,అంగన్వాడీ టీచర్ వంశీ ప్రియ మరియు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ యల్లావుల మధు

**నిడమానూరు, జనవరి 08(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ గురువారం జిల్లా మేనేజర్ యల్లావుల మధు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 అంబులెన్స్ సిబ్బంది పనితీరును,అందులోని వైద్య



పరికరాలను మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు 108 సిబ్బంది యాదగిరి, ప్రతాప్, గోవింద్, తదితరులు, పాల్గొన్నారు.

## నల్లబండగూడెం సాయి మందిరంలో అన్నదానం, ప్రత్యేక పూజలు

**కోదాడ రూరల్ జనవరి 8( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజా కర్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నల్లపాటి సిద్దు శేఖర్ శ్రావణి దంపతుల కుమారుడు నిర్వాన్ రామ్ పుట్టినరోజు



సందర్భంగా అన్నదాతలకు గా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు సేవించారు. అనంతరం దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈదర నరసింహారావు, ఈదర వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, సత్యనారాయణ, వీరభద్రం (పటేల్), అర్చకులు సాయి శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఏకరూప దుస్తులను
## పంపిణీ చేసిన సర్పంచ్ చింతల కిషన్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిరుమన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఏకరూప దుస్తులను నూతన సర్పంచ్ చింతల కిషన్ పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు అనంతరం అంగన్వాడీ టీచర్ ఆసిఫాను పిల్లల యోగక్షమలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు తయారుచేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి వాడుతున్న పదార్థాలపై అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రంలో నీటి సౌకర్యం లేదని చెప్పడమైనది. ఫ్యాన్ కూడా లేదని మౌలిక వసతులు లేకపోవడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు సర్పంచ్కు వివరించారు సర్పంచ్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా అన్ని సదుపాయాలను సమకూరుస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ గ్రామ పెద్దమనుషులు బాలకృష్ణ వాసు నరేందర్ కారోబార్. లక్ష్మ అంగన్వాడి టీచర్ ఆసిఫా ఆయమ్మ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

### అక్షర వికాసం వయోజన విద్య కార్యక్రమం పై
## మహిళలకు అవగాహన నిర్వహించిన ఏపీఎం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 8** ఇందల్వాయి మండలం కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ సంఘంలో ఈరోజు చదువురాని మహిళలకు అవగాహన నిర్వహించిన ఏపిఎం సునీత తెలంగాణ ప్రభుత్వం వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అక్షర వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి మహిళకు చదువు రావాలనే లక్ష్యంతో ఈరోజు ఇందల్వాయి మండలం . ఈ సందర్భంగా మహిళలు తప్పనిసరిగా చదువు నేర్చుకోవాలని చదువు ద్వారా సో లాభంతో పాటు సమాజంలో గౌరవం పెరుగుతుందని ఏపిఎం సునీత వివరించారు అట్లాగే సీసీ ఉదయ్ మాట్లాడుతూ మహిళా విద్యతో కుటుంబం గౌరవం గ్రామంఅభివృద్ధి చెందుతుందని అన్నారు. సీఏ రాధిక అక్షర వికాసం కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని చదువు నేర్చుకోవడానికి ముందుకు వచ్చారు అక్షర వికాసం యోజన విద్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ ముందుకు వచ్చారు

## వడ్డెర ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి
– జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్
– సదాశివనగర్ మండల అధ్యక్షుడు ర్యాపని సహేందర్





**సదాశివనగర్ జనవరి 8 (ప్రజాజ్యోతి)** వడ్డెర కుల గౌరవం, స్వాభిమానానికి ప్రతీక అయిన మహనీయుడు వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలను జనవరి 11న జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, సదాశివనగర్ మండల అధ్యక్షుడు ర్యాపని సహేందర్ పిలుపునిచ్చారు. వడ్డెర కుల బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర ఓబన్న జీవితం న్యాయం, ధైర్యం, త్యాగానికి ప్రతీక అని అన్నారు. సామాజిక అణచివేతకు, అక్రమాలకు ఎదిరించి నిలిచిన పోరాట యోధుడిగా ఓబన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయడం, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం ఈ జయంతి వేడుకల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**వడ్డెర ఓబన్న ఉ చరిత్ర, త్యాగ గాథ**

వడ్డెర ఓబన్న 19వ శతాబ్ద ఆరంభంలో జన్మించిన ధైర్యశాలి. అప్పటి సామాజిక పరిస్థితుల్లో పేదలు, కార్మికులు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న అణచివేతను తట్టుకోలేక, అన్యాయానికి ఎదురెళ్లిన విప్లవ స్వభావం ఆయనది. ముఖ్యంగా వడ్డెర కులంపై జరుగుతున్న వివక్షకు గళమెత్తి, ప్రజలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేశారు. గ్రామాల్లో ప్రజల మధ్య న్యాయ భావనను బలపరిచి, అక్రమ వసూళ్లు, బలవంతపు పనులకు వ్యతిరేకంగా నిలిచిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ధనం, అధికారాల కోసం కాకుండా ప్రజల గౌరవం కోసం పోరాడిన వ్యక్తిగా ఓబన్న చరిత్రలో నిలిచారు. తన జీవితాన్ని ప్రజల హక్కుల కోసం అర్పించి, చివరికి వీరమరణం పొందిన త్యాగమూర్తిగా వడ్డెర ఓబన్నను వడ్డెర సమాజం ఆరాధిస్తుంది.

**జయంతి వేడుకల ప్రాధాన్యం**


జనవరి 11న నిర్వహించే 219వ జయంతి సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, ఆయన జీవితంఉ పోరాటాలను వివరిస్తూ సభలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువతకు ఆయన చరిత్రను తెలియజేయడానికి ఉపన్యాసాలు, చర్చా కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు సూచించారు.

**ఏకతాటిపై నిలవాలి**

వడ్డెర సమాజం విద్య, ఉపాధి, రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలంటే ఏకతాటిపై నిలవడం అత్యవసరమని పిట్ల శ్రీధర్, ర్యాపని సహేందర్ పేర్కొన్నారు. ఓబన్న ఆశయాలే మార్గదర్శకంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘ నాయకులు, మండలఉగ్రామ అధ్యక్షులు, యువజన విభాగ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి: అనిల్ పటేల్

**రాజంపేట జనవరి 8 (ప్రజా జ్యోతి)** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధికి బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజంపేట మండల అధ్యక్షుడు అనిల్ పటేల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాజంపేట తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు కాకపోవడంతో బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. బీసీలకు ప్రత్యేక చట్టబద్ధతతో కూడిన సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రతి డాక్టర్ తమ విధుల్లో ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టీకరణ
- మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం





**ఆర్మూర్ జనవరి 08 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలను, ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స వార్డు, రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా, ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికంగా నెలకు సగటున ఎన్ని సాధారణ ప్రసవాలు చేస్తున్నారు, సిజేరియన్లు ఇక్కడే అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి సర్పంచ్‌గా బాధ్యతలు
– గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కాట్రోత్ పూజారి



**బాన్సువాడ ఆర్ సి జనవరి 08 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ మండలంలోని మోగులన్పల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా సర్పంచులు లేకపోవడంతో గ్రామ పాలన కుంటుపడింది. సెక్రెటరీల ఆధ్వర్యంలో మాత్రమే పనులు సాగడంతో అభివృద్ధి నత్తనడకన కొనసాగింది. ఈ పరిస్థితుల్లో ఇటీవల సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన కాట్రోత్ పూజారి గ్రామంలో నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. రిటైర్డ్ ఉద్యోగిగా తన జీవితాన్ని గడిపినప్పటికీ, గ్రామానికి మరియు గ్రామ ప్రజలకు ఏదో ఒక సేవ చేయాలనే బలమైన సంకల్పంతో సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన కాట్రోత్ పూజారి తనదైన శైలిలో గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.గ్రామంలో గురువారం పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల అవసరాలకు తక్షణ స్పందన ఇస్తున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన తక్కువ కాలంలోనే గ్రామంలో మార్పు కనిపిస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రిటైర్డ్ అయినా సేవాభిలాష తగ్గలేదని, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని కాట్రోత్ పూజారి చెబుతున్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న ఆయనకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు.

# బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర ఆరోపణలు
– వైద్యుడిపై లైంగిక వేధింపుల ఫిర్యాదు విచారణ ప్రారంభించిన పోలీసులు



**బాన్సువాడ / బీర్కూర్, జనవరి08 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఒక వైద్యుడిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాగ గిరీష్ తమ కింద పనిచేస్తున్న ఫార్మసిస్ట్ మౌనికను గత ఆరు నెలలుగా లైంగికంగా వేధిస్తున్నాడని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోమవారం బాధితురాలు తన భర్తతో కలిసి బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు సమాచారం. బాధితురాలి వాంగ్మూలం మేరకు,సదర్ వైద్యుడుచెప్పినట్టు వినాలని లేకపోతే విధుల నుండి తొలగిస్తానని బెదిరింపులకు గురి చేశారని ఆమె తెలిపారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న తమ పరిస్థితిని ఆసరాగా చేసుకొని వైద్యుడు తనపై ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై బాధితురాలి భర్త ఆధారాలతో కలిసి వైద్యుడిని నిలదీయగా, తప్పును అంగీకరించకుండా ఇతర కింది స్థాయి సిబ్బందిపై నిందలు వేయడం గమనార్హమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఉమ్మడి మండలాలకు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విధులకు సమయపాలన పాటించకపోవడం, కింది స్థాయి సిబ్బంది సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని స్థానికులు అంటున్నారు. నర్సులు, ఫార్మసిస్ట్‌లు ఇతర ప్రాంతాల నుంచి బదిలీలపై వచ్చిన వారిపట్ల సంరక్షణతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, పై అధికారుల మాటే శాసనంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ ఘటనపై దళిత సంఘాలు, యూనియన్ నాయకులు స్పందిస్తూ, సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు జరిగాయని, అధికారులు వాటిని బయటకు రానివ్వకుండా కప్పిపుచ్చారని ఆరోపిస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో వాచ్‌మన్, అటెండర్ వంటి సిబ్బంది లేకపోవడం వల్ల ఆసుపత్రి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని, మహిళా సిబ్బంది భద్రతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
– మున్సిపల్ చైర్మన్ బరిలో గాజుల రాజేశ్వర్ – సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవలో తనదైన ముద్ర



**బాన్సువాడ ఆర్ సి జనవరి 08 (ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల వేడి తగ్గక ముందే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యం లో బాన్సువాడలో రాజకీయం వేడెక్కింది ఈ క్రమంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి ఆశావహ యువ నేతలు రంగంలోకి దిగుతున్నారు. ప్రస్తుతం బాన్సువాడ నియోజకవ ర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడముతో, ఆ పార్టీ టిక్కెట్ దక్కిం చుకోవడానికి పోటీ తీవ్రమైంది. ఈ పోటీలో ముందంజలో ఉన్న యువ నాయకుల్లో ఒకరిగా గాజుల రాజేశ్వర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బాన్సువాడ కొయ్యగుట్ట వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వర మోటార్స్ యజమానిగా వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సంపాదించుకున్న రాజేశ్వర్, ఇప్పుడు ప్రజాసేవ వైపు అడుగులు వేస్తున్నారు. యువకుడిగా ఉండటం, అన్ని వర్గాలతో పరిచయాలు ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయన సామాజిక సేవలో ముందుంటారు , ముఖ్యంగా పద్మశాలి కమ్యూ నిటీకి చెందిన వ్యక్తి కావడం వల్ల ఆయనకు బలమైన ఓటు బ్యాంకు ఉండటం రాజకీయం గా కలిసివచ్చే అంశంగా కనిపి స్తోంది. రాజకీయంగా కూడా రాజేశ్వర్ కు బలమైన సంబంధాలు ఉన్నాయి. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజుకు అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన ఆయన, గత పదేళ్లకు పైగా ఆయనకు వ్యక్తిగత కార్యదర్శి గా పనిచేస్తూ అనేక సామాజిక, రాజకీయ కార్యక్ర మాల్లో చురు కైన పాత్ర పోషించారు. ప్రజలతో మమేకమయ్యే విధానం,సమస్యలపై స్పందించే ప్రతి ఒక్కరికీ నవ్వుతూ పలకరించడం ఆయనకు మంచి పేరు తెచ్చింది అనే చెప్పాలి అదేవిధంగా ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మాజీ డీసీసీ బీ చైర్మన్,పోచారం భాస్కర్ రెడ్డితో కూడా ఆయనకు సన్ని హిత సంబంధాలు ఉన్నాయి. కాసుల బాలరాజు, పోచారం భాస్కర్ రెడ్డి వంటి నాయకుల మద్దతు తప్పకుండా తనకే ఉంటుందని రాజేశ్వర్ ఆశా భావంతో ఉన్నారు. రాజకీయాలకే పరిమితం కాకుండా, సామా జిక సేవా కార్యక్రమాల్లో కూడా రాజేశ్వర్ ముందంజలో ఉంటు న్నారు. మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారు లకు అవసరమైన ఆట వస్తు వులు, పలకలు, బలపాలు, పెన్సిళ్లు వంటి సామాగ్రిని ఆయన స్వయంగా అందించిన సందర్భాలు ఉన్నాయి. చిన్నా రుల భవిష్యత్తుపై ఆయన చూపుతున్న శ్రద్ధ స్థానికంగా ప్రశంసలు పొందుతోంది. ఆధ్యాత్మికంగా కూడా ఆయన బలంగా ఉండటం మరో ప్రత్యే కత. గ్రామాల్లోని ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న రాజేశ్వర్, ముఖ్యంగా కొయ్యగుట్టలోని పంచముఖి హనుమాన్ ఆలయానికి విశేష సేవలందిస్తూ భక్తులమన సులు గెలుచుకుంటున్నారు. ఇలా రాజకీయ అనుభవం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక దృక్పథం, ఈ మూడు కలయికతో గాజుల రాజేశ్వర్ బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల్లో ఒక బలమైన అభ్యర్థిగా అవతరిస్తున్నా రని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. యువతకు ప్రతినిధిగా, ప్రజలతో మమేక మయ్యే నాయకుడిగా ఆయన ప్రయాణం ముందుకు సాగడా నికి మున్సిపల్ ఎన్నికలు సహ కరించవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలి

– డీఈవో ఎల్లంకి శ్రీనివాసరెడ్డి




**కొండపాక, జనవరి 8( ప్రజా జ్యోతి):–** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ఎల్లంకి శ్రీనివాసరెడ్డి సూచించారు. గురువారం కుకునూరుపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదవడం, రాయడంతో పాటు గణిత భావనలను బలంగా పెంపొందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి అన్ని అంశాల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఫిబ్రవరిలో జాతీయ విద్యా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మూడవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి విద్యా ప్రమాణాల స్థితిగతులను అంచనా వేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ (ఖీశీబఅఅస్త్రఱశీఖుశ్రీ ాఘుతీఅఱఅస్త్ర) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా గణితం, ఇంగ్లీష్ అంశాలపై విద్యార్థులకు ఎక్కువగా ప్రాక్టీస్ చేయించాలని, అవసరమైతే అదనంగా ఒక గంట సమయాన్ని కేటాయించి శిక్షణ ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, మిడ్‌లైన్, ఎఫ్ఏఉ3 పరీక్ష పత్రాలను డీఈవో పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మండలంలోని హనుమాన్‌నగర్, మాత్‌పల్లి, కోనాయిపల్లి, వడ్డెర కాలనీ, కాశీనగర్, కొలోనివంపు, రామునిపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను డీఈవో సందర్శించారు. విద్యార్థులను ఇంగ్లీష్, తెలుగు, గణితం అంశాల్లో పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంట ఎంఈఓ బచ్చలి సత్తయ్య, సీఆర్పీ సంతోష్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

– చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి
– ఉపాధి పొందే స్థాయి నుండి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలి
– మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ ఫెస్టివల్‌లో వక్తలు





**సిద్దిపేటఅర్బన్, జనవరి8(ప్రజాజ్యోతి):–** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సిద్దిపేట మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్ కుమార్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం కామర్స్ ఫెస్టివల్ (ఫుడ్ ఫెస్టివల్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తో పాటు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. అనుకున్న లక్ష్యం నెరవేర్చుకుని ఉపాధి పొందే స్థాయి నుండి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో తమ నైపుణ్యాన్ని చాటుకొని ముందుకు సాగాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మహిళా అభివృద్ధి కోసం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఉపాధి పొందాలనుకునేవారు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంస్కృతి సంప్రదాయాలతో పాటు చదువులోనూ ముందుండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్ ను అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మురం శెట్టి రాములు, గేము నాయక్, పాపయ్య, సువర్ణాదేవి, శంకరాచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అర్చక, ఉద్యోగులకు

# సమాన వేతనం ఉపెన్షన్ కల్పించాలి




**కొమురవెల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి):–** తెలంగాణ రాష్ట్ర దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు, ఆలయ ఉద్యోగులకు సమాన వేతనం, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి సమావేశం గురువారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మలు పాల్గొని మాట్లాడారు. దేవాదాయ శాఖలో వేతన వ్యత్యాసాలు, పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అర్చక ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు, పెన్షన్, ఆరోగ్య భద్రత కల్పించాలని, పీఆర్సీ, ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని జేఏసీ నేతలు హెచ్చరించారు.

# కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేద్దాం

– సర్పంచులు, అధికారుల సమైక్యత రాగం



**ములుగు,జనవరి 8 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి సర్పంచుల తో అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీడీవో మేరీ స్వర్ణలత కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ ల తో అధికారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించగా అధికారులు సర్పంచ్ ల బాధ్యతలు వివరిస్తూ చేయాల్సిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. అలాగే గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులు సర్పంచులకు తెలపకుండా అధికారులు చేపట్టవద్దని సర్పంచులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షమ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా సర్పంచులు చూడాలని తెలిపారు. అనంతరం అధికారులు, సర్పంచులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి కొత్తగా ఎన్నికైన సర్పంచుల ను ఎంపీడీవో మేరీ స్వర్ణలత శాలువాలతో సన్మానించారు.



# నర్సాపూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేయ్యాలి: ఎంపీ

- మాజీ కౌన్సిలర్లతో ఎంపీ కీలక సమావేశం
- సంక్రాంతి ముగ్గుల్లో 'కమలం' వికసించాలి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ఘాటు విమర్శ
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు.!



**నర్సాపూర్, జనవరి 08 (ప్రజాజ్యోతి)** త్వరలో జరగనున్న నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించాలని, పట్టణంపై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని బిజెపి క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎంపీ సూచించారు. "ప్రతి వార్డులోనూ ఆడపడుచులు తమ ఇంటి ముంగిట వేసే ముగ్గుల్లో బీజేపీ చిహ్నమైన కమలం పువ్వు కనిపించేలా చూడాలి. కాషాయ రంగు ముగ్గులతో ప్రతి గడపపై బీజేపీ ముద్ర పడాలని మాజీ కౌన్సిలర్లకు వినూత్న ప్రచార శైలిని వివరించారు. నేటి నుండే తమ వార్డుల్లోని ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు పార్శ్వాలు**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగుతూ రెండు పార్టీలు లోపాయకారి ఒప్పందంతో ఒకటేనని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మంత్రిగా పనిచేసిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి అప్పట్లో ఆ పార్టీ ప్రయోజనాల కోసం పనిచేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉంటూ అధికారాన్ని చలాయిస్తూ ప్రతిపక్షలపై దుమ్మెత్తిపోయడం ఆమె ద్వంద్వ నీతికి నిదర్శనం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది గోరంతే అయినా, ప్రచారం మాత్రం కొండంత చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ రెండు పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటితేనే నర్సాపూర్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మహిళలకు ఆర్థిక సాక్షరతపై అవగాహన అవసరం

– ఆర్బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి ఎంజె రెహమాన్
– తొగుటలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు




**తొగుట, జనవరి 08 (ప్రజాజ్యోతి):** స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సాక్షరతపై అవగాహన అవసరమని ఆర్బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి ఎం.జె. రెహమాన్ సూచించారు. తొగుట ఏపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన ఆర్థిక సాక్షరత అవగాహన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరత అవగాహనపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆర్బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి ఎం.జె. రెహమాన్, సిద్ధిపేట లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరి బాబు, ఏపిఎం బాబు రావు, స్థానిక ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖా నిర్వాహకులు, సేర్ప్ శాఖ సిబ్బంది, సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళలు హాజరు కాగా ఆర్బిఐ ఏజిఎం ఆర్థిక సమగ్రత, సామాజిక భద్రత పథకాలు, ఆర్బిఐ ఒంబుడ్స్‌మన్ పథకం గురించి అవగాహన కల్పిస్తూ, సురక్షత బ్యాంకింగ్ అలవాట్ల ప్రాధాన్యతను వివరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలు పంట రుణాలు, సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు రుణాలు, విద్యా రుణాలు, గృహ రుణాలు తదితర అంశాలతో పాటు వడ్డీ సబ్సిడీ, సిబిల్ సంబంధిత సమస్యలు, రుణాల సకాలంలో చెల్లింపు ప్రాముఖ్యత గురించి మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళలకు ఆర్థిక అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు.

### సంక్రాంతి పండుగకు

# ఊరెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

– ఇళ్ల భద్రతపై డీఎస్పీ నరేందర్ గౌడ్ హెచ్చరిక



**తూప్రాన్ ప్రజా జ్యోతి జనవరి 8** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచించారు. పండుగ రోజుల్లో చాలా మంది ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే అవకాశం ఉండటంతో దొంగతనాలు, చోరీలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసే సమయంలో పక్కాగా చూసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలను భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని, అవసరమైతే పోలీసులకు కూడా తెలియజేయాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రజలను కోరారు. పండుగను ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలంటే భద్రతే ప్రధానమని పేర్కొన్నారు.

# మొదటి గ్రామ సభ విజయవంతం

– గ్రామ అభివృద్ధి లక్ష్యం – గ్రామ సర్పంచ్ రాము యాదవ్




**మనోహరాబాద్, జనవరి 08 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతన పాలకవర్గం మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు. గురువారం, జరిగిన గ్రామసభ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ రాము యాదవ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తేవాలని గ్రామంలో వార్డుల వారీగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు మహిత మండల్ భవన్ నూతన గ్రామపంచాయతీ భవన్ ఏర్పాటు కోసం తీర్మానాలు ఏర్పాటు చేశామని రాము యాదవ్ తెలిపారు. ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు మహిళా సంఘం భవన్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామసభలో గ్రామ సర్పంచ్ యాదవ్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తానని గ్రామసభలో ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్, సత్యనారాయణ, ఎల్మ భాస్కర్, చింతల బాబు, మన్నె శ్రీకాంత్, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, కాల్ మీ బాలమణి ఆంజనేయులు యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### టిజిఐసి జోనల్

# మేనేజర్‌ను కలిసిన గ్రామ సర్పంచ్

– ముప్పిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డు నుంచి కొత్తూరు గ్రామం వరకు 60 పీట్ల రోడ్డు కోసం వినతిపత్రం
– కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్



**మనోహరాబాద్, జనవ8 08 (ప్రజాజ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, జిల్లాలో రెండో పారిశ్రామిక ప్రాంతమని చెప్పుకోబడుతున్న పరిశ్రమలకు వెళ్లాలంటే రోడ్డు కుంతల మయంగా మారిందని గ్రామ సర్పంచ్ రాము యాదవ్, ఉప సర్పంచ్ మాధవి వెంకటేష్ యాదవ్, గురువారం టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ అనురాధ కు వినతి పత్రం ఇచ్చారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రజలకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వినతి పత్రం ఇవ్వడంతో జోనల్ మేనేజర్ అనురాధ సానుకూలంగా స్పందించి వెంటనే రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. ముప్పిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్డు నుంచి కొత్తూరు గ్రామం వరకు 60 పీట్ల రోడ్డు వేయాలని కోరారు టి జి ఐ ఐ సి ఎండికి ప్రతిపాదనలు పంపి త్వరలో రోడ్డు వేసే విధంగా చూస్తారని జోనల్ మేనేజర్ అనురాధ తెలిపినట్లు రాము యాదవ్ అన్నారు.

# ప్రజల సంక్షమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

– వెల్దుర్తి పట్టణంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ
– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేశం చారి



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 8** వెల్దుర్తి పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హనుమాద్రి కల్పనకు రూ.50,000, గజం నరేష్‌కు రూ.47,500, హనుమాద్రి కమలకు రూ.42,500 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి మాట్లాడుతూ ఈ చెక్కుల మంజూరుకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారం అందిందని అయన తెలిపారు. ప్రజల సంక్షమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, గజం ప్రవీణ్, దండు రాములు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌ను సర్కిల్‌గా ప్రకటించి ఎల్బీనగర్ జోన్‌లో కలపాలి

- తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తాలో ధర్నా
- సాగర్ హైవేపై సుమారు 6 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
- నగరం తగలబడుతుంటే ఓ చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తీరు
- ప్రజల మనోభావాలతో ఆడుకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదు





**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 08 (ప్రజాజ్యోతి) :** ప్రజల మనోభావాలను గౌరవించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ హెచ్చరించారు. రోమ్ నగరం తగలబడుతుంటే ఓ చక్రవర్తి తనకేమి పట్టదు అన్నట్లుగా పిడేలు వాయించుకుంటూ కూర్చున్న చందంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తీరు ఉన్నదని ఆయన మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాను ముక్కలుగా చేసి హైదరాబాదులో కలపాలని ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, తుర్కయంజాల్ మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేస్తూ 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో విలీనం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సాగర్ హైవే తుర్కయంజాల్ చౌరస్తాలో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దిష్టిబొమ్మ దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించడంతో యంజాల్ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లే వాహనాలు, యంజాల్ నుండి ఎల్బీనగర్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోవడంతో ఇరువైపులా సుమారు ఐదు ఆరు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ ట్రాఫిక్‌లో ఓ అంబులెన్స్ ఇరుక్కుపోవడంతో బిజెపి పార్టీ నాయకులు అంబులెన్స్ ను పంపించివేసి మరల ధర్నా కొనసాగించారు. ఓల్డ్ సిటీ వద్దురా రంగారెడ్డి ముద్దురా అంటూ నినాదాలు చేశారు. నిర్వహించడం జరిగింది.



రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాను ముక్కలుగా చేసి హైదరాబాదులో కలపాలనే ఆలోచన ను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ నీ అస్తవ్యస్తం చేస్తూ 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో విలీనం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర పభుత్వం స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించి, ప్రజా అవసరాల దృష్ట్యా దగ్గరగా ఉన్న ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. దాదాపు లక్ష ఓటర్లు ఉన్న తుర్కయంజాల్ ను నాలుగు డివిజన్ లుగా ఏర్పాటు చేయాలన్నారు. అధికారుల అవగాహన లోపంతో 75 వేల ఓటర్ల తో తొర్రూరు డివిజన్ గా,25 వేల ఓటర్లతో తుర్కయంజాల్‌ను డివిజన్‌గా చేసి ఆదిభట్ల సర్కిల్‌లో కలపడంతో తుర్కయంజాల్ ప్రజలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, ఇతర అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ చేస్తూ జీవో జారీ చేసి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని, లేదంటే రాబోయే రోజుల్లో నిరసనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీకి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజెప్పడానికి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు లక్ష జనాభా కలిగిన తుర్కయంజాలను రెండు వార్డులుగా విభజించారని,50 వేల జనాభా కలిగి పూర్తిగా ముస్లింలు ఉన్న జల్ పల్లి ని మూడు వార్డులుగా చేశారన్నారు, తమకు డివిజన్లో అన్యాయం జరిగిందని బాధపడుతున్న సమయంలో ఆదిభట్ల సర్కిల్లో కలిపి తమకు అన్యాయం చేశారన్నారు. తుర్కయంజాల్ ను ఎల్బీనగర్ జోన్ లో విలీనం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని, ఎందుకంటే ప్రతి ఒక్కరూ బస్సులో కూడా ఎల్బీనగర్ జోనల్ ఆఫీస్ కు వెళ్లేందుకు సులభంగా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓల్డ్ సిటీలో కలిపి ఇక్కడి నుండి వచ్చే ఆదాయాన్ని ఓవైసీ చేతిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ ఆందోళనలు ఆగవని, ప్రభుత్వం స్పందించకుంటే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రామ్ రెడ్డి, కొండ్రు పురుషోత్తం, తూళ్ల నరసింహ గౌడ్, నోముల కార్తిక్, కరాడి శ్రీలత అనిల్ కుమార్, మల్లెల ప్రేమ్ సాయి, కొంతం బల్ రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పల్స సాయి కుమార్, మైలారం బాబు, దార వెంకటేశ్, దాసు, నందగిరి సురేష్, రవీందర్ రెడ్డి, ఆరని నాగరాజు, సురేష్ సాగర్, విశాల్ గౌడ్, శ్రవణ్, లక్ష్మ, యూసుఫ్ రెడ్డి, గుండా కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పిలుపు



**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ నెల 18 నాడు ఖమ్మంలో ఐదు లక్షల మంది సిపిఐ కార్యకర్తలతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని దానికి కుత్బుల్లాపూర్ మండలం నుంచి వందలాదిగా కార్యకర్తలు తరలిరావాలని నేడు జగద్గిరిగుట్ట చౌరస్తా వద్ద సిపిఐ కుత్బుల్లాపూర్ మండల్ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ విచ్చేసి మాట్లాడుతూ దేశంలో సంపూర్ణ స్వరాజ్యాన్ని కోరుతూ తీర్మానం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ లో ఆవిర్భవించి ఎన్నో కుట్ర కేసులను బ్రిటిష్ ప్రభుత్వం వేసినప్పటికీ భయపడకుండా స్వతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొని విద్యార్థులను, యువకులను, కార్మికులను, రైతులను సమీకరించి చైతన్యపరిచి ప్రజానాట్యమండలి కలలతో స్వాతంత్రోద్యమ ఆకాంక్షలను ప్రజల్లోకి చొప్పించి అనేక ఉద్యమాలు నిర్వహించిన కారణంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. బ్రిటిష్ వారు పారిపోవడానికి అతి ప్రధానమైనటువంటి బాంబే కార్మికుల సమ్మె, నావికాదళ సిబ్బంది తిరుగుబాటు కు నాయకత్వం వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ నేనని అప్పటి నుండి ఇప్పటివరకు ఈ దేశంలో రైతుల సమస్యలను తీర్చడానికి దున్నేవానికే భూమి అనే నినాదం, ఇండ్లు లేని వాళ్లకు ఇండ్ల మరియు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని నినాదం, కార్మికుల కోసం కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం, ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యా, వైద్యం కావాలని అందరికీ ఉపాధి ఇవ్వాలని నినాదంతో పోరాటాలను నిర్వహిస్తున్నటువంటి ఏకైక పార్టీ సిపిఐ అనిఅన్నారు., నేడు డబ్బు మద్యంప్రభావంతో రాజకీయాలు కలుషితమైనటువంటి నేపథ్యంలో డబ్బు మద్యం లేని నిజమైన ఎన్నికల కోసం నిలబడుతూ నేటికీ ప్రజల నాలుకలో మునిగి ప్రజా సమస్యల కోసం ఎర్రజెండాలే ప్రత్యామ్నాయ అనే విధంగా ఉన్నదని దానిని మరింతగా విస్తృతపరచడానికి ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ఉపయోగపడుతుందని కావున కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు, సానుభూతిపరులు ప్రతి ఒక్కరు ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సీనియర్ నాయకులు సీవెంకటేష్, దుర్గయ్య శాఖ కార్యదర్శిలు సహదేవ రెడ్డి, వెంకటేష్ సిపిఐ నాయకులు ఇమామ్, సామిల్ నరసయ్య, నర్సింలు, జానకి రాములు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.ల

## జీవనాధారం ఉంటే సంబరం... సంబరం అంటే పండుగ

- ప్రతి ఒక్క మహిళ స్వశక్తితో ఎదగాలి
- అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** మహిళలందరూ స్వశక్తితో ఎదుగుతూ రాజకీయ రంగంలో ముందుండాలని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ లో నివసించే శివలీల అనే పేదింటి ఆడ బిడ్డకు పూల వ్యాపారం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.5000 వేల రూపాయల చెక్కులను శివలీలకు అందించారు. ఈ సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చిరు వ్యాపారమైనా చేసుకుంటూ తమ స్వశక్తి తో ముందుకెళ్లాలని కోరారు. మహిళల కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

## ఘనంగా శ్రీగిరి సుధాకర్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త శ్రీగిరి సుధాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరేక పూడి గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరేక పూడి గాంధీ మాట్లాడుతూ రాజకీయంగాను, వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని అన్నారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠిన తరం

- రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే కేసుతో పాటు వాహనం సీజ్
- వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 08 (ప్రజాజ్యోతి)** మల్కాజ్ గిరి కమిషనరేట్ సిపి అవినాష్ మహంతి నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠిన తరం చేయడం జరిగిందని ఈ క్రమంలో సిపి ఆదేశాల మేరకు రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్. శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ హైవే ఇంజాపూర్ కమాన్ వద్ద ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేసినట్లుగానే రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేస్తే కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. చాలామంది వాహనదారులు రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమై ప్రాణ నష్టం వాటిల్లుతుందని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సిపి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తే ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు. రాంగ్ రూట్ లో వాహనం నడిపినట్టుగా సీసీ కెమెరాలో నమోదైన భారీగా జరిమానాలు తప్పవన్నారు. వాహనదారులందరూ అలర్ట్ గా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి యాదయ్య,ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, సిబ్బంది శ్రీను నాయక్, ప్రభాకర్, శ్రావణి పాల్గొన్నారు.

## ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీలో దోమల నివారణకు తక్షణమే ఫాగింగ్ చేయాలని విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి) :** కూకట్పల్లి గౌరవనీయులైన కమిషనర్, కూకట్‌పల్లి జోన్ పరిధిలోని, డివిజన్ నెం. 121 (కొత్త డివిజన్ నెం. 248) లో ఉన్న ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీ నివాసితులుగా, మేము ఎదుర్కొంటున్న తీవ్రమైన దోమల సమస్యను మీ దృష్టికి తీసుకురావడానికి ఈ లేఖ రాస్తున్నాము. మా కాలనీలో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీని కారణంగా కాలనీ వాసులు, ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వెక్టార్-జనిత వ్యాధుల వచ్చే ప్రమాదంలో ఉన్నారు. మున్సిపల్ విభాగం నుండి దోమల నివారణకు అవసరమైన ఫాగింగ్ మరియు లార్వా నియంత్రణ చర్యలు మా కాలనీలో కొంతకాలంగా చేపట్టబడలేదని తెలియజేయడానికి చింతిస్తున్నాము. దయచేసి మీరు ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని మా వంతుగా విజ్ఞప్తి చేస్తున్నాము. సంబంధిత పబ్లిక్ హెల్త్ విభాగానికి వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఆలస్యం చేయకుండా ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీలో ఫాగింగ్ బృందాలను పంపి, సమగ్ర దోమల నియంత్రణ కార్యకలాపాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాము. మీరు ఈ ప్రజా ఆరోగ్య సమస్యను అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షులు పి హనుమంతరావు మరియు రవి, నర్సింగరావు రమేష ,బాలరాజ్, శ్రీకాంత్,లక్ష్మణ్ శ్రీరామ్, చంద్రయ్య,గోపాల్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్షను విద్యాశాఖలో విలీనం చేసి.. ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలి

- గట్యానాయక్, బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు





**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల కేంద్రములో మండల విద్యాశాఖాధికారి గోపాల్ నాయక్, వికారాబాద్ జిల్లా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పాండునాయక్, బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్ చేతుల మీదుగా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ గాంగ్యనాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ మాట్లాడుతూ సమగ్రశిక్ష ను విద్యాశాఖలో విలీనం చేయాలని, సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులందరినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ నాయకులు యం.రవీందర్ నాయక్, జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్,ఆయా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు బుగ్గయ్య, వెంకటయ్య, బుచ్చి లింగం, ఖాజా, బుచ్చయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీశైలం, మోహన్ బాబు, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరిగిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ ఆర్. హరి కృష్ణన్

**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ పరిధిలో నేడు ఉదయం మూడు గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ (ఆపరేషన్) ఆర్. హరి కృష్ణన్ తెలిపారు. 11 కేవీ శ్రీనివాస్ స్టీల్ ఫీడర్, 11 కేవీ టూ-వన్ ఫీడర్‌లలో నిర్వహణ పనులు చేపట్టనున్న కారణంగా ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు. ఈ విద్యుత్ నిలిపివేతను వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## దాతల సహకారం పాఠశాలల అభివృద్ధికి ఎంతో అవసరం : మండల విద్యాధికారి

- పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం గ్రామ సర్పంచ్





**పరిగి, జనవరి 08 (ప్రజాజ్యోతి) :** పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల విద్యా ప్రగతికి దాతల సహకారం ఎంతో అవసరమని పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్ తెలిపారు. గురువారం పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మిట్ట కోడూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గఫార్ విద్యార్థినీ విద్యార్థులు ఆడుకోవడానికి పదివేల రూపాయలు విలువచేసే వివిధ ఆట వస్తువులను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాధికారి మాట్లాడుతూ దాతల సహకారం చిరస్థాయిగా ఉంటుందని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ పి మాణిక్యం మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో నిరంతరం కృషి చేస్తున్నారని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఆట వస్తువులు విరాళంగా అందజేసిన డాక్టర్ గఫార్ ని మండల విద్యాధికారి, సర్పంచ్ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం, గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీ జహంగీర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, గడిసింగాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ జాంప్లా, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ నర్సింలు, కవిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడంగల్ నారాయణ పేట ఎత్తిపోతల పథకంపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ



**దౌల్తాబాద్ జనవరి, 08(ప్రజాజ్యోతి) :** దౌల్తాబాద్ మండల కేంద్రంలో నేడు నారాయణపేట కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. 4885 కోట్ల వ్యయంతో చేపట్టబోయే ఇట్టి ప్రాజెక్టు పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు కోడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల మండలాల్లోని పలు గ్రామాల రైతులతో పాటు ముఖ్య నాయకులు, సర్పంచులు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ తో పాటు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీఈ సత్యనారాయణ రెడ్డి సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు ప్రాజెక్టు నిర్మాణానికి సానుకూలంగా స్పందించారు.

## సంకుకై కరాటే పోటీల్లో లాడ్స్ స్కూల్ విద్యార్థులకు ద్వితీయ తృతీయ బహుమతులు....




**బాలాపూర్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** జనవరి 4న గోవాలోని పాండా ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రా లెవెల్ కరాటే పోటీల్లో లాడ్స్ స్కూల్ విద్యార్థులు పి. యుతిక, ఎం. అక్షర గౌరీ, ఎం. రణవీర్ ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా లాడ్స్ గ్రూప్ సంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి వారిని గురువారం అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంకుకై కరాటే అంటే శూన్యమైన చేతులు అని అర్థం వచ్చే ఒక జపానీస్ యుద్ధ కల ఇది ఆత్మరక్షణ, శారీరక మానసికత ,ఆరోగ్యం, ఏకాగ్రత వంటి ప్రయోజనాలు అందిస్తుందన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలు ఎదుర్కొనేందుకు విద్యార్థినిలకు ఈ శిక్షణ ఎంతగానో మనోధైర్యాన్ని కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సహపాఠ్యాంశాలను నేర్పుతూ విద్యార్థుల్లోని ప్రతిభను బయటకు తీయడం లాడ్స్ స్కూల్ విద్యాలయాల ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్, ఆధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంగి లో యూరియా కొరత లేదు:
### అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్

వేములవాడ జనవరి, 8:ప్రజాజ్యోతి.
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవందని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రదీప్ కుమార్ అన్నారు. స్థానిక రైతు వేదికలో మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ.రుద్రంగి లో యూరియా కొరత లేదని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, సనుగుల-రుద్రంగి ఆధ్వర్యం లో, జుజూశీం యంత్రంలో అన్లైన్ డిడి నంబర్ నమోదు సమయంలో కొంత సాంకేతిక లోపం ఏర్పడడంతో రైతులు వేచి ఉండడం జరిగిందని దానిని కొన్ని న్యూస్ పేపర్లో యూరియా కొరత ఉందని ప్రచురించడం జరిగిందని అది వాస్తవం కాదని అన్నారు.రెగులర్ గా యూరియా స్టాక్ వస్తుందని ఇప్పటివరకు దాదాపు 10 వేల బస్తాలు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.యూరియా కొరత లేదని సాంకేతిక లోపం వల్ల యూరియా పంపిణీ ఆలస్యం అయ్యింది అని, ఇకముందు సాంకేతిక లోపం జరగకుండా ఉండేల చర్యలు తీసుకుంటామని అన్నారు..ఈ కార్యక్రమంలో,హీూా ప్రియదర్శిని, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో గందరగోళం..
### రీ-సర్వే చేపట్టి అక్రమాలు తొలగించాలి
### మున్సిపల్ కమిషనర్‌కు బండారి కనకయ్య వినతి



**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి) జనవరి 8:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపీసీ జ్యోతినగర్ (24వ డివిజన్) ఓటర్ల జాబితాలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా మారాయని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు బండారి కనకయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రీ-సర్వే నిర్వహించి, తప్పిదాలతో కూడిన ఓటర్ల జాబితాను సరిదిద్దాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కనపెట్టి గతంలో ప్రకటించిన 2585 మంది ఓటర్ల జాబితాలో అనర్హుల పేర్లు కొనసాగుతుండగా, అర్హులైన పలువురు ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు ఆయన వినతిలో స్పష్టం చేశారు. ఇది ఓటు హక్కును హరించే ప్రయత్నమేనని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో అధికారులు స్వయంగా పర్యటించి ఇంటింటా పరిశీలన జరిపి, పూర్తి పారదర్శకతతో నిబంధనల మేరకు న్యాయబద్ధమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్పందించిన మున్సిపల్ అధికారులు విషయాన్ని గంభీరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు

## అనారోగ్య సమస్యల రాకుండా జాగ్రత్తగా ఉండాలి
### - కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):**
గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాలని సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ సూచించారు. మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గుడిసె




గట్టయ్య యాదవ్ ను మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సిహెచ్ ప్రవళిక మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని వచ్చిన మెడికల్ ఆఫీసర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మధుకర్ ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు పుష్ప, నవీన, పద్మ పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్
### ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తంరెడ్డి

**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్





సంక్రాంతి కప్ ను మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తంరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు భారతదేశంలో క్రికెట్ కు ప్రాధాన్యత చాలా ఉందని సచిన్ టెండూల్కర్ విరాట్ కోహ్లీ లా మీరందరూ ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండా పాపారావు, మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, పేరవేన లింగయ్య యాదవ్, విద్యార్థి జేపీసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, బండారి సమ్మయ్య, అక్కపాక సది, మిడివెల్లి చిన్న లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి
### ప్రత్యేక సిలబస్, నాణ్యమైన విద్య: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్ జనవరి 8( ప్రజా జ్యోతి )**
విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తారని అన్నారు. ప్రత్యేక సెలబస్ ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నాణ్యమైన విద్య అందుతోందని యూనిఫాం, పుస్తకాలు వంటివి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఉచితంగా షూ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ స్కూళ్లలో పిల్లల నమోదు, హాజరు పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.



**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన**

పర్లపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. రోజు చదవడం, రాయడం తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పడమే కాకుండా విషయాన్ని అర్థం చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. బుధవారం బోధనను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

**కరీంనగర్ టౌన్ జనవరి 8 (ప్రజా జ్యోతి ):**
జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయ చైర్మన్లు, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులతో సమీక్షించారు. వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్ ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.



## షిరిడి సాయి ఆలయంలో అన్నదానం

**మంథని, జనవరి 08 (ప్రజాజ్యోతి):**
మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం సందర్భంగా ఆలయ



పూజారి రామడుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని ఇప్పటినుండి ప్రతి రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు.

## కండ్లపెల్లి చెరువు ధ్వంసం గూర్చి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన కండ్లపెల్లి రైతులు

**జగిత్యాల టౌన్, జనవరి 08,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన కండ్లపెల్లి గ్రామ రైతులు ఫోన్ లో మాట్లాడుతూ కండ్లపల్లి చెరువు క్రింద 100ల ఎకరాల భూమిలో రైతులు పంట నారు వేసుకున్నారు గుర్తు తెలియని వ్యక్తులు చెరువు మత్తడిని బ్రీచ్ అడిగారు రైతులు నారు పోసుకున్నారు వారు పంట నష్టపోకుండా వెంటనే మత్తడి పున నిర్మాణం చేయించాలి మత్తడి





కండ్లపల్లి చెరువు మత్తడి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఈ చెరువు లోని నీరు వృదా అవుతుంది అని రైతులు అందరం నష్టపోతాం అని జీవన్ రెడ్డి కి తెలిపారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి తక్షణమే స్పందించి అధికారులతో చేశారు వారి పైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఒక వేళ ఇరిగేషన్ సిబ్బంది మరమ్మతుల కోసం ధ్వంసం చేసిన యెడల రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వనిది క్రాప్ హాలిడే ప్రకటించనిది ఎలా చేస్తారు అని మరమ్మతులు ప్రధానం కానీ రైతులకు ముందస్తు సమాచారం తెలపకుండా చేయవద్దు అని అన్నారు మార్చి నెలలో పొలాలు అయిపోయిన తర్వాత చేయాలని క్రాప్ హాలిడే ప్రకటించనిది మరమ్మతులు చేస్తే రైతులు నష్టపోతారు అని అధికారులకు సూచించారు.వెంటనే మత్తడి పూడ్చాలని అధికారులకు సూచించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట

**కొడిమ్యాల,జనవరి 08,(ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సబ్ ఇంజనీర్ మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామంలో ప్రజా బాట నిర్వహించారు.అనంతరం




మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు,సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీట్ల అనూష శేఖర్,లైన్ మెన్ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎండపల్లి,జనవరి 9,(ప్రజా జ్యోతి),**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రహీం కుమార్తె నామకరణ మహోత్సవ



కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు,ఈ నామకరణ మహోత్సవానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై, చిన్నారికి అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, శానబండ సర్పంచ్ గాదం భాస్కర్ , సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వ్యాళ్ళ రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## జగిత్యాల జిల్లా దివ్యాంగుల నూతన కమిటీ ఎన్నిక

**జగిత్యాల టౌన్, జనవరి08, ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లాలోని సీనియర్ దివ్యాంగ నాయకులచే నూతన కమిటీ ఎన్నిక 2025 జనవరి 08 గురువారం రోజున జరిగింది.ఈ కమిటీ ఎన్నిక దాదాపు 90 నుండి 120 మంది దివ్యాంగా నాయకుల చేత ఎన్నిక నిర్వహించి భవిష్యత్తు ప్రణాళిక కార్య నిర్వహణ కొరకు,హక్కుల సాధన గురించి అధ్యక్ష, ఉపాధ్యక్ష నియోజకవర్గ మరియు మండల స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు కాగా, కమిటీ పార్టీలకు అతీతంగా, వ్యక్తిగత ప్రయోజనాలకు తావు లేకుండా పారదర్శకంగా కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగిందని తెలిపారు. జగిత్యాల జిల్లా దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడిగా లంక దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అస్గర్ మహమ్మద్ ఖాన్, మేక అంజయ్య, ముత్తు మహేష్, ఎడిపెల్లి శ్రీనివాస్, మాసం నరసయ్య, ఎండి ఆఫీజా, బూతగడ్డ అంజన్న, ప్రధాన కార్యదర్శి: బొలిశెట్టి రాజేష్, అన్నపు రాజేందర్. కోశాధికారిగా : గొల్లపల్లి శ్రీధర్ పెగడపల్లి, సంయుక్త కార్యదర్శి: మడిశెట్టి రాజు, పోచమ్మ లలిత,గౌరవ సలహాదారులు గుడిసెల గంగాధర్ ( సర్పంచ్) గౌరిశెట్టి చంద్రశేఖర్ మరియు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.



## ఇందిరమ్మ చీరల పంపిణీ
### నూతన పాలక వర్గానికి సన్మానం

**కొడిమ్యాల,జనవరి 08,(ప్రజాజ్యోతి):**
మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను గ్రామ సంఘాల విఓఏలు,విఓ పాలక వర్గ సభ్యులు ఘనంగా సన్మానించి,అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపియం మల్లేశం,సీసీ మరియ,కమల, స్వరూప,వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో 60 మంది విద్యార్థుల ఎంపిక




**కొత్తగూడెం జనవరి 8 (ప్రజాజ్యోతి):** వేపలగడ్డ అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు గ్రాండ్ గురు కంపెనీ నిర్వహించినటువంటి జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండ్ చావా లక్ష్మనారాయణ , హెచ్ఆర్ లు అర్పితా, బ్యాల రత్నకుమారి లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని దానిలో భాగంగానే జాబ్ మేళా నిర్వహించినట్లు వారు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంత యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఎంపికైన వారికి మూడు నెలలు ప్రొబిషన్ పిరియడ్ ఉంటుందని అనంతరం ఆరు లక్షల ప్యాకేజ్ ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాలో 250మంది విద్యార్థులు పాల్గొనగా గ్రూప్ డిస్కషన్ ,ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్ ఆధారంగా 60 మందిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. తమ కళాశాల నందు రానున్న రోజుల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్ష్పతి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ఓడిలు మునీర్, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ప్రధాన
## ఆసుపత్రిలో రేపు ప్రత్యేక వైద్య శిబిరం



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 8 – ప్రజాజ్యోతి:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్, డైరెక్టర్(పా) గౌతం పోట్రు సూచనల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జనవరి 10వ తారీఖున ప్రత్యేక ఈఅబశ్రీశ్రీఎన్‌టి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో చెవి, ముక్కు, గొంతు సమస్యలు ఉన్న వారి కోసం ఈఅబశ్రీశ్రీఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైద్రాబాద్ వారిచే శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక మెగా ఈఅబశ్రీశ్రీఎన్‌టి, నవజాత శిశువుల వినికిడి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కావున సింగరేణి సంస్థలో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబసభ్యులకు, మెడికల్ కార్డ్ హోల్డర్స్ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని, వైద్య పరీక్షలకు వచ్చే వారు ఉదయం 9 గంటల నుంచి సింగరేణి ప్రధాన ఆసుపత్రికి కి రావాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రాణ రక్షణ సాధ్యం

– రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – మీ భద్రత మీ చేతుల్లోనే సిఐ రవీందర్





**గుండాల ప్రజా జ్యోతి జనవరి. 8.** వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని గుండాల సీఐ లోడిగా రవీందర్ అన్నారు ‘ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రత నియమాలపై పలుచోట్ల వాహనదారులను ద్వేషించి మాట్లాడారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని’ ‘నిర్లక్ష్యం అజాగ్రత్త కారణంగా మరణాలు సంభవిస్తున్నాయని సీఐ అన్నారు.. తాగి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలకు ముప్పు కలిగించేవారు అవుతారని అందువల్ల మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ బైక్ పై వెళ్లేటప్పుడు హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని కారులలో ఇతర వాహనాలలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుందని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీస్ చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. అనంతరం సీఐ లోడిగా రవీందర్ పోలీస్ సిబ్బంది. వాహనదారులతో బైక్ ర్యాలీ నిర్వహించారు

## 28న ఏజెన్సీ దళిత ర్యాలీ

– దళిత హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం – చదలవాడ సూరి



**కొత్తగూడెం, జనవరి 8(ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనే డిమాండ్ తో ఈనెల 28న కొత్తగూడెం కేంద్రంలో ర్యాలీ నిర్వహించబోతున్నామనిహహాదళిత ఏజెన్సీ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఉమ్మడి నాలుగు జిల్లాలలో ప్రధానంగా భద్రాద్రి జిల్లాలో ఏజెన్సీ పేరుతో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో అవకాశం లేకుండా ఉన్నదని అన్నారు, ఈ ప్రాంతాలలోనే పుట్టి జీవనాన్ని కొనసాగిస్తున్న దళితులకు ఒక న్యాయం మరొకరికి ఇంకో న్యాయమా అని ప్రశ్నించారు, ఏజెన్సీ ప్రాంతాలలో దళితులుహహాలా వెనుకబాటులోనే ఉన్నారని వారు అభ్యున్నతి లోకి వచ్చి అన్ని రంగాలలో రాణించాలి అంటే ఏజెన్సీలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని , మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోవు కార్పొరేషన్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో ఎస్సీలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గతంలో రాజ్యాంగం ద్వారా ఏజెన్సీలో కూడా దళితులకు సమాన హక్కు ఉండేదని అది కొంతమంది కుట్ర దారుల వలన నిర్వీర్యం అయిందని పేర్కొన్నారు, తమ హక్కుల సాధన కోసంహహాభద్రాద్రి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు, జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంత దళిత ప్రజానికం భారీగా ఈ ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సీఎం కప్ క్రీడలకు దరఖాస్తు చేసుకోవాలి

– ఎంపీడీవో బాలరాజు – ఎంఈఓ పార్వతమ్మ

**గుండాల ప్రజా జ్యోతి జనవరి 8.** జనవరి 17 నుండి ఫిబ్రవరి 14 తేదీ వరకు నిర్వహించనున్న సీఎం క్రీడలకు ఆసక్తి గల యువకులు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు మండల విద్యాశాఖ అధికారి పార్వతమ్మ కోరారు గురువారం ప్రకటన విడుదల చేశారు యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి 17 నుండి ఫిబ్రవరి14 తేదీ వరకు నిర్వహించనున్న సీఎం కప్ 2026 పోటీలకు ఆసక్తి కల యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 17 నుంచి 22 గ్రామస్థాయిలో జరుగుతాయని 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో జరుగుతాయని ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గస్థాయిలో జరుగుతాయన్నారు 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో క్రీడ పోటీలు నిర్వహిస్తారని వారు తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ(ఎస్ ఏ టి జి) వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణ పై సమీక్షా



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 8 – ప్రజాజ్యోతి:** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈనెల 26 న నాడు నిర్వహించ తలపెట్టిన 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేయు విషయమై గురువారమున సింగరేణి ప్రధాన కార్యాలయము నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ&ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సంధర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్ల గురించి సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ&ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసే కవాతు వందనం, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, వేడుకలలో పాల్గొనే ఉత్తమ ఉద్యోగులు, సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేసి ఈ 77వ గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, ముకుంద సత్యనారాయణ, డిజిఎం(ఈ&ఎం) ట్రాన్స్పోర్ట్ బి.సీతారాం, డిజిఎం (ఈ&ఎం) ఎం.రాజశేఖర్, డివై.సిఎంఓ కే.నాగరాజు, ఎస్ఈ(సివిల్) రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎంలు కే.సునీల్ కుమార్, వి.దేవేందర్ రెడ్డి, డివై.ఎఫ్ఎం ఈ.రమేష్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, గౌస్ పాషా, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జేటిఓ కే.మదన్ గోపాల్, జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర పర్సనల్, సిబ్బంధి పాల్గొన్నారు.

## వైరా పురపాలక చైర్మన్ రేసులో ముందున్న – పణితి సైదులు.!



**ఖమ్మం – వైరా: జనవరి 8 ప్రజా జ్యోతి** వైరా పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత మొదటిసారి ఎన్నికల్లో ఏడవ వార్డు కౌన్సిలర్ గా జనరల్ స్థానంలో పణితి ఉష పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఉషా దంపతుల పనితీరు అభినందనీయమని వార్డు ప్రజలు ప్రశంసిస్తున్నారు. వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేశారని చెప్పుకుంటున్నారు. కౌన్సిలర్ భర్త పణితి సైదులు స్వతాహాగా మృదుస్వభావి కావడంతోపాటు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతున్న యువకుడిగా పేరు ఉంది. ఆయన సంపాదిస్తున్న ఆదాయంలో నుండి కొంత పేదల కోసం ఖర్చు చేస్తున్న తీరు ప్రజల్లో ప్రశంసలు వినిపిస్తున్నాయి. వార్డులో ఎవరికి ఆపద వచ్చినా తక్షణమే వెళ్లి వారి కష్టాల్లో పాలుపంచుకునే స్వభావం సైదులుకు మొదటి నుండి ఉంది గడిచిన ఐదేళ్ల కౌన్సిలర్ పదవి కాలంలో వార్డు అభివృద్ధితో పాటు మున్సిపాలిటీ పరిధిలో అనేక సామాజికసేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. నీరుపేదలకు, అనేకమందికి ఆర్థిక సాయంతో తోడ్పాటునందించి, ప్రజల మన్ననలు పొందారు. పట్టణ ప్రజల్లో మంచి పేరున్న పణితి సైదులు ఈ దాపా కుడా ఎస్సీ రిజర్వేషన్ అయితే చైర్మన్ పదవి ఆయనకే దక్కనున్నట్టు ప్రజల్లో భారీగా ప్రచారం జరుగుతుంది. సైదులు పదవిలో ఉంటే పురపాలక సంఘం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఆయనకున్న పరపతితో అధికంగా నిధులు తెచ్చి పట్టణాన్ని సుందరీకరణ చేస్తారనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుండి ముమ్మాటికి చైర్మన్ అభ్యర్థి సైదులేనని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిపుడి కోటేశ్వరావు అన్నారు. వివాదారైహితుడిగా పేరున్న సైదులే చైర్మన్ పదవికి సమర్థుడని కాంగ్రెస్ భావిస్తున్నట్టు తెలిసింది. ఈ నెల చివరికల్లా ఎన్నికలు పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆలోచన సజావుగా జరిగితే జనవరి మాసంలోనే కొత్త పాలకవర్గం కొలువు తీరే అవకాశం ఉంది. ఈ నెలలోనే ఎన్నికల తేదీని ఖరారు చేసి సంక్రాంతి పండుగ తర్వాత నామినేషన్ ప్రక్రియ అమలు చేస్తారని సమాచారం. జనవరి చివరి వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

### టియుడబ్ల్యూజే (ఐజేయు)
## మండల మహాసభను జయప్రదం చేయండి

– యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏపూరి, కొత్తూరి



**కారేపల్లి, జనవరి 8 ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో( గంగమ్మ తల్లి గుడి పక్కన) నేడు శుక్రవారం జరిగే టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) మండల మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏపూరి లక్ష్మనారాయణ, కొత్తూరి శ్రీనివాస్ లు కోరారు. సింగరేణి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ యూనియన్ జిల్లాఅధ్యక్షులుఏనుగువెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావు లు పాల్గొంటారని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### సిపిఐ శతజయంతి ఉత్సవాలను
## జయప్రదం చేయండి: గోపాలరావు




**ఖమ్మం – వైరా జనవరి 8 ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ శత జయంతి ఉత్సవాలు ఈనెల 18న ఖమ్మం ఎస్సార్ అండ్ బీ,జే,ఎన్,ఆర్ కాలేజీ గ్రౌండ్ నందు లక్షలాది మందితో ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా సభను, ర్యాలీని విజయవంతం చేయాలని గురువారం వైరా పార్టీ కార్యాలయంలో గోడ పోస్టర్స్ పార్టీ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 18న జరుగు బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి రాజా వస్తున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ సభ్యులు కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, రైతాంగం, మహిళాలు, అభ్యుదయవాదులు మీడియా మిత్రులు ప్రైవేట్ ఉద్యోగస్తులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు వివిధ రకాల ప్రజానికం భారీ సంఖ్యలో పాల్గొని సభను, ర్యాలీని విజయవంతం చేయాలని కోరినారు . ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, పార్టీ సభ్యులు గౌరవరపు జగదీష్ ,గారపాటి అశోక్ , తగరం గురుమూర్తి ,గోరంపూడి రంజిత్ ,రామకృష్ణ నరసింహ, సుధాకర్ ,దారా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు అక్షరాభ్యాసాలు
## చేయించిన సర్పంచ్ చిన్నయ్య



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** రఘునాధపాలెం మండలం కొర్లబోడు తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయకు,ఉపసర్పంచ్ బానోత్ భీంలా నాయక్ ఆధ్వర్యంలో గురువారం అంగనవాడి స్కూల్ లో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం తన ఒడిలో చిన్నారిని కూర్చో బెట్టుకొని పిల్లలకు అక్షరాభాష్యం చేయించడం అంగన్వాడి పిల్లలు అందరికీ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి ఆయా మరియు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు

### విద్యుత్ వినియోగదారులకు
## సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం

సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి



**సత్తుపల్లి జనవరి08(ప్రజా జ్యోతి)** విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సిజిఆర్ఎఫ్1 చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 11/33 కె.వి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డి.ఈ.ఈ రాములు పర్యవేక్షణలో సబ్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు లో సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు. కేబుల్ డ్యామేజులు, కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు, కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్ల గురించి, అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రాబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తామన్నారు. లాంగ్ లెన్త్ వైర్ల సంరక్షణకు ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని, తద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. వినియోగదారుల నుంచి20 ఫిర్యాదులు వచ్చాయని, డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని వినియోగదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ ,అంకారావు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## నాటు సారా, బెల్లం, పట్టిక పట్టివేత

ఒకరి అరెస్ట్, బైక్ స్వాధీనం



**కొత్తగూడెం, జనవరి 8 (ప్రజాజ్యోతి):** నాటుసారా రవాణా సమాచారం మేరకు కొత్తగూడెంహహాహేమచంద్రాపురం రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనం మీద తరలిస్తున్న 25 కేజీల బెల్లం, 2కేజీల పటిక, 2 లీటర్ల నాటు సారాయి పట్టుకునిహహాచుంచుపల్లి మండలం 9వ మైల్ తండాకు చెందిన ఇస్లావత్ రవి అను వ్యక్తి మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ. గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రామకృష్ణ గౌడ్, రమేష్, పార్థసారథి పాల్గొన్నారు.

## మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

## టెలీమెట్రీల ఏర్పాటులో నిర్లక్ష్యం

- నిధులు దారిమళ్లినా ప్రభుత్వం చోద్యం
- కేఆర్ఎమ్‌బీ తీరుపై మండిపడ్డ హరీష్ రావు
- నిరుద్యోగులపై దమనకాండ దారుణం
- ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
- జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి8(ప్రజాజ్యోతి):** నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎమ్‌బీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు పక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, 2016లో జరిగిన కేఆర్ఎమ్‌బీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఐఖీఓః.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలిమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదంటూ హరీశ్ రావు ఈ సందర్భంగా పెదవి విరిచారు. సబ్ జ్యూడీస్ అని సాకులు చెప్పే కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పోలవరం– నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు పక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేవలం లేఖలు రాస్తూ కాలయాపన చేయకుండా.. నిధులు మళ్లించిన కేఆర్ఎమ్‌బీపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నామని రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు కీలక సూచన చేశారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు.

## ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ÷ూగా, ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.

## జాతీయ ప్రామాణికాలతో గిరిజన సంక్షమశాఖ బాల బాలికల క్రీడల పోటీలు

**ఏటూర్ నాగారం జనవరి 08 ప్రజా జ్యోతి:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ కొమురం భీం క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి గిరిజన సంక్షమ శాఖ క్రీడలు 2వ రోజు మంగళవారం జాతీయ స్థాయి ప్రామాణికాలతో నిర్వహిస్తున్నారు స్పోర్ట్స్ ఆఫీసర్స్, ఫిజికల్ డైరెక్టర్ల యొక్క ఆధ్వర్యంలో ప్రతి క్రీడకు ఒక కన్వీనర్ బాధ్యత వహిస్తూ వారి పరివేక్షణ లో ఉత్తమ ప్రదర్శన కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికీ ప్రోత్సహం అందిస్తున్నారు మారుతున్న క్రీడా నియమ నిబంధనలు దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ ప్రామాణికలు విద్యార్థులకు పరిచయం చేస్తున్నారు రాష్ట్రం నలుమూల నుండి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థి క్రీడాకారులు అంతో శ్రద్ధగా నూతన క్రీడా విషయాలు నేర్చుకుంటూ మంచి క్రీడా ప్రదర్శన గెలుపు కోసం పోటీ పడుతున్నారు రెండోవ రోజు కబడ్డీ,కోకో, వాలీబాల్, టెన్నికోట్, ఆర్చరీ, చెస్ క్యారమ్, అతెలిటిక్స్ ఉదయం 8 గంటల నుండే ప్రారంభం చేశారు వాలీబాల్ లో 14 సం " బాలురు ఏటూర్ నాగారం జట్టు భద్రాచలం జట్టుపై విజయం సాధించారూ, మైదాన ప్రాంతం టీం ఒకటి ఉట్నూర్ పై విజయం పొందరు వాలీబాల్ అండర్ 17 బాలురు ఉట్నూర్ 2 పై ఉట్నూర్ ఒకటి విజయం సాధించారు ప్లెయిన్ ఏరియా 2 పై భద్రాచలం విజయం సాధించడం జరిగింది, ఖో ఖో లో ప్లెయిన్ 2 పై భద్రాచలం విజయం పొందరు ప్లెయిన్ ఏరియా 2 పై ఏటూర్ నాగారం జట్టు విజయం పొందరు ఖో ఖో బాలికల 17సం " ప్లెయిన్ ఏరియా 1 పై ఉట్నూర్ 1 గెలిచారు, ప్లెయిన్ ఏరియా 2 పై ఏటూర్ నాగారం విజయం పొందరు, కబడ్డీ అండర్ 17 బాయ్స్ ప్లెయిన్ ఏరియా 2 పై భద్రాచలం విజయం పొందరు, కబడ్డీ బాలికల అండర్ 17 లో ప్లెయిన్ ఏరియా 2 పై భద్రాచలం





విజయం పొందరు ఉట్నూర్ 1 పై ఉట్నూర్ 2 విజయం పొందరు, అథ్లెటిక్స్ లో షాట్ పట్ లో మొదటి బహుమతి ఉట్నూర్ 1 జోన్ నుండి యం. ఇంద్రబాబు, రెండోవ బహుమతి కే ఉమేష్ భద్రాచలం, పి సందీప్ భద్రాచలం గెలుపొందారు 100 మీటర్స్ పరుగు పందెం లో అండర్ 17 విభాగం లో యం. ఇంద్రబన్ మొదటి బహుమతి, డీ లోకేష్ భద్రాచలం రెండవ స్థానం, యం మనోజ్ ఉట్నూర్ 1 మూడోవ స్థానం పొందారు 100 మీటర్స్ అండర్ 17 విభాగం లో బాలికల విభాగం లో మొదటి స్థానం బీ. నవ్య శ్రీ, ఏటూర్ నాగారం జోన్, ఏ. శైలజ ఉట్నూర్ జోన్ రెండవ స్థానం, వై, శృతిహాసన్ భద్రాచలం జోన్ నుండి మూడవ స్థానం లో నిలిచారు 100 మీటర్స్ అండర్ 14 బాలురు లో మొదట స్థానం టీ సిద్ధార్థ దొర,భద్రాచలం, రెండోవ స్థానం కి అజయ్ కుమార్, ఉట్నూర్ 1, ఎస్. చరణ్ తేజ ఉట్నూర్ 1 గెలుపొందారు



100 మీటర్స్ 17 బాలికల విభాగం లో ఏ. లావణ్య, ఉట్నూర్ 2 మొదటి స్థానం, కే. వర్షిణి భద్రాచలం రెండోవ స్థానం, జి. సింధు మూడోవ స్థానం ఏటూర్ నాగారం గెలుపొందారు 600 మీటర్ల పరుగు పందెం లో అండర్ 14 బాలికల విభాగం లొ జి. అరుణ ఉట్నూర్ మొదటి స్థానం, ఈ సమీర భద్రాచలం రెండోవ స్థానం, జ. మహాలక్ష్మ ఉట్నూర్ 2 మూడవ స్థానంలో గెలుపొందారు, అండర్ 14 600 మీటర్లు బాలురు పరుగు పందెంలో ఈ చరణ్ ఏటూర్ నాగారం మొదటి స్థానం,సోనూ రెండవ స్థానం ఉట్నూర్ 1, పి ధీరజ్. భద్రాచలం మూడవ స్థానంలో గెలుపొందారు 800 మీటర్ల బాలికల పరుగు పందెం లో ఎం. చిన్న భాయ్ ఉట్నూర్ 1 స్థానం, ఉట్నూర్ 2 , బీ దుర్గా రెండవ స్థానం భద్రాచలం, మూడవ స్థానంలో ఏం. రాజేశ్వరి ఉట్నూర్ 2 వ స్థానంలో గెలుపొందారు అండర్ 17 బాలురు 800 మీటర్ల పరుగు పందెం లో మొదట బహుమతి ఏ మహేష్ బాబు ఉట్నూర్ 1 , రెండవ స్థానం లో బి మోహిత్ భద్రాచలం, మూడవ స్థానంలో ఉట్నూర్ కే.రోహిత్ గెలుపొందారు షాట్ పూటు అండర్ 14 విభాగం లో జోగా నిక్షత భద్రాచలం మొదట స్థానం అన్నాబోయిన ఓజశ్రీ భద్రాచలం రెండోవ స్థానం,హైమవతి ఏటూర్ నాగారం గెలుపొందారు చెస్ లో అండర్ 14 బాలికల విభాగం లో పి లహరిక ఏటూర్ నాగారం, జి నందిని ఉట్నూర్ 1, పి విమల ఉట్నూర్ 1 గెలుపొందారు అన్ని క్రీడలు లీగ్ పద్ధతి లో క్రీడలు కొనసాగుతున్నాయి

# పర్యావరణంలో పరాకాష్ట..?

**చేపల చెరువుకు 6 లక్షలు..!**

**ప్రజల ప్రాణాల ఖరీదు ఎంత..?**

**ఎమ్మెస్ కంపెనీకి 150 ఎకరాలు అసైన్డ్..?**

**పర్యావరణం మేలు కొరకు పలు తీర్మానాలు**

**మండల ప్రజలంతా ఏకతాటిపై స్పందన**

**కెమికల్ ఫ్యాక్టరీ తొత్తులకు తాయిలాలు..?**

**ఇలా అయితే ఐక్యత శూన్యమేనా..?**

**ప్రజా శ్రేయస్సుకు సైతం ఉత్తి మాటలేనా?**

**భిక్కనూర్ జనవరి 08 (ప్రజా జ్యోతి):** భిక్కనూరు మండల వ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా



గత బుధవారం అధికారులతో, ప్రజా నాయకులు, ప్రజా సంఘాలు, ఆయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలు, తాజా మాజీ సర్పంచులు, మేధావి వర్గం, యువజన నాయకులు సైతం సభా వేదికపై గొంతు విప్పి ఈ యొక్క ఫ్యాక్టరీల నుండి వచ్చే గరళం మాకు వద్దు ప్రభుత్వం అనుమతులు ఇస్తే ముందుగా విషం తాగించండి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంతవరకు సమంజసమే భావి భవిష్యత్తు కొరకు భావితరాల కొరకు మన ఊరు మన గ్రామాన్ని చుట్టుపక్కల ప్రాంతాలను పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో ముందుండి నడిచిన నాయకులు సైతం నడుం బిగించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యం బాగుండాలని ఈ యొక్క కెమికల్ ఫ్యాక్టరీలను తరలించేంతవరకు, అదేవిధంగా నూతనంగా నిర్మించే కెమికల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వకుండా ప్రజాభిప్రాయాన్ని తెలిపిన ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా గొంతు విప్పి ప్రభుత్వానికి వినబడేలా అధికారులకు విన్నవించారు.

**కేవలం చేపల చెరువుకు ఆరు లక్షలు..!**

సభా ముఖంగా ఆ గ్రామ ప్రజలు ఈ యొక్క కెమికల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న వ్యర్థ పదార్థాల వలన జల కాలుష్యం ఏర్పడి చెరువులోని చేపలు అస్వస్థకు గురై నష్టం వాటిల్లడం జరిగిందని ఎందుకుగాను ఆ యొక్క కెమికల్ ఫ్యాక్టరీ ఆ చెరువు లోని చేపల ఖరీదు ఆరు లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. ఇదే అదునుగా ప్రజలు ఆ యొక్క చేపలను తినడం వలన ఎన్ని వందల మంది ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదో ఆలోచించాల్సిన విషయం ముఖ్యంగా చేపలకు ఖరీదు కట్టించారు. అదే ప్రాణాల ఖరీదు విలువ ఎంత..? చెప్పాల్సిందే ఈ కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యం అని అన్నారు.



**వాయు జల కాలుష్యం..!**

ఈ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ప్రాంతాలు పొద్దంతా పొగతో వ్యర్థ పదార్థాలను వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం రాత్రివేళ కెమికల్ వ్యర్థ పదార్థం రహస్యంగా చెరువులో కలపడం వలన ఇటు పంటలకు నష్టం, అటు వాతావరణం కాలుష్యం



అదేవిధంగా అందంగా సుందరంగా పెయింట్ వేయించుకున్న భవనాలు సైతం కలర్ మారుతున్న తరుణం, అంతేగాక బోర్లలో వాటర్ కూడా కలర్ మారి పంట పొలాలు పారుతున్న దృశ్యం అనేకం అయినా ఈ ఫ్యాక్టరీ పైన పట్టించుకోని అధికారులు కరువయ్యారా..?

**సభలో మాట్లాడిన వారు సైతం...?**

సభలో అందరి మదిలో మానవతా దృక్పథంతో ప్రత్యేక దృష్టితో ప్రజల శ్రేయస్సు కోరి ప్రజాభిప్రాయంలో మంచి అభిప్రాయాన్ని వ్యక్తపరిచి ప్రజలకు అనుగుణంగా ఎలాంటి తారతమ్యం లేకుండా సభలో ప్రజాభిప్రాయాన్ని ప్రజల శ్రేయస్సు కొరకు మాట్లాడిన వారు స్థానికులే కానీ లేదా స్థానికేతరులు గానీ కాకపోతే రాజకీయ నాయకులైన, అధికారులైన, అనధికారులైన, ప్రజా ప్రతినిధులైన, తాజా మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, ఈ సభలో గొప్ప గొప్పగా ప్రసంగించడం



జరిగింది. ఇంతవరకు సమంజసమే ప్రజల కొరకు పాటుపడిన ప్రజా నాయకులు అంటూ మండల కేంద్రంలో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

**ఫ్యాక్టరీ యాజమాన్యంతో మతలబు..?**

ఎందుకో మరి మొన్నటి వరకు ప్రజల పైన ప్రేమ చూపించిన వ్యక్తులు అందరు కాదు కొందరు మాత్రమే అందులో ఫ్యాక్టరీ యాజమాన్యం తొత్తులు ప్రజాభిప్రాయ సేకరణ తదుపరి ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చే తాయిలాలకు వత్తాసు పలుకుతూ మాట మార్చే దిశలో రంగులు మారిన ఊసరవెల్లిలా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీ యాజమాన్యానికి అనుకూలంగా లో లోపల సపోర్ట్ చేసే విషయంలో కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో సత్సంబంధాలు మెరుగుపడుతున్నాయని విశ్వసనీయవర్గాల సమాచారం..? అయితే ఇదే నిజమైతే ప్రజా ప్రభుత్వంలో ప్రజాక్షత్రంలో నిలబెట్టి నిలివెత్తున ప్రజల క్రోధానికి బలికాక తప్పదని హెచ్చరిస్తున్నటువంటి మేధావి వర్గం.

**అధికారులు సైతం..**

ప్రజాభిప్రాయాన్ని సభలో ప్రసంగించిన ముఖ్య నాయకుల మాటలు విన్న తదుపరి ఎలాంటి అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేయకుండా ప్రభుత్వం పని ప్రభుత్వమే చేసుకుంటుంది అనే విధంగా అధికారులు ఎలాంటి అభిప్రాయం గానీ సమాధానం కానీ చెప్పకుండా స్థిమితంగా ఉండడం పై



పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే మండల కేంద్ర వ్యాప్తంగా కెమికల్ ఫ్యాక్టరీలు వద్దు అనే నినాదం పై సభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయంలో ప్రజల తీర్పును గౌరవించి ప్రజల కొరకు ప్రజల క్షమం కొరకు ప్రజల పక్షన అధికారులు ఉండి ప్రజా ప్రభుత్వానికి



ప్రజల నివేదికను అందించి భావితరాలకు భవిష్యత్తును అందించే దిశగా ప్రజల మేలుకోరి అధికారులు సలహాలు సూచనలు ప్రభుత్వానికి అందించి ఇలాంటి ఫ్యాక్టరీలను ఈ చుట్టుపక్కల నెలకొల్పకుండా ఉండి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజల ధన,ప్రాణ నష్టాలు జరగకుండా సుస్థిరమైన జీవితం గడిపే విధంగా ఒక ప్రత్యేక ఒరవడికతో క్షత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని మండల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

**వాతావరణ కాలుష్యం ఉన్నట్టా లేనట్టా ..!**

రాఘవ ఫార్మ కంపెనీ, విజయసాయి కంపెనీ, మహేశ్వరి ఆయిల్ కంపెనీ, సలాక కంపెనీ, తదితరుల ఫార్మసీ కంపెనీలు సైతం వాతావరణానికి కారణంగా నడుపుతున్న వాటిపైన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు. ఈ వాతావరణ కాలుష్యం వలన అంతంపల్లి లో ఉన్నటు వంటి కాలుష్యానికి సంబంధించి తొలగించాలని, జంగంపల్లి తలమడ్ల శివారులో ఉన్న ఫ్యాక్టరీలు ఇవి కూడా మూసివేయాలని మండల ప్రజలు కాకుండా రాజంపేట మండల ప్రజలు కూడా ఐక్యత చెందుతున్నారు వారు సైతం ప్రజా యుద్ధానికి ప్రజాభిప్రాయా సేకరణలో గట్టి పోటీని ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం.

**తస్మాత్ జాగ్రత్త...!**

పరిశ్రమంలో ఉన్నటువంటి వాళ్ళు ఈ రైస్ మిల్ వాళ్లు కూడా భిక్కనూరు మండల ప్రాంతాన్ని ఒక దరిద్రంగా తయారు చేయడం జరిగింది. మరి దీని పైన కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఇటు అధికారులను కోరుతున్నారు.రానున్న కాలంలో రాబోయే తరాలకు భిక్కనూరును మియాపూర్ పటాన్చెరు సంగారెడ్డి ఇలాంటి విషపూరితమైన ఇండస్ట్రియల్ ఏరియా గా మార్చి బిక్కనూర్ మండలంలో మార్చే దిశలో ఫ్యాక్టరీ యాజమాన్యాలు సిద్ధమవుతున్నాయని చెప్పవచ్చు. ఇదే జరిగితే ప్రజల మనోధైర్యం సదుద్దేశంతో శాంతియుతంగా వాతావరణాన్ని అదుపులో ఉంచడానికి ప్రజల ఉనికిని కాపాడుకోవడానికి తాము దేనికైనా తెగిస్తారని శాంతియుత పోరాటం పోరాటంలో భాగంగా బుధవారం జరిగిన ప్రజా సేకరణలో నిక్కచ్చిగా మాట్లాడి పరిశ్రమ యాజమాన్యాన్ని నిలదీసిన కొందరిని ముడుపులు చెల్లించే పనిలో ఈ యాజమాన్యం చాప కింద నీరుల పని చేస్తుందని విశ్వసనీయ సమాచారం.? ఇలాంటి వారికి తస్మాత్ జాగ్రత్త ప్రజల చేత ఇలాంటి సభా వేదికపై చెంపపెట్టుగా నిర్ణయం తీసుకుంటారని అన్ని రకాల ప్రజలు తగిన బుద్ధి చెప్పే విధంగా సిద్ధం ఉంటారని విశ్వసనీయ సమాచారం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967